జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 116 విశాఖపట్నం | సోమవారం 10 జనవరి 2022 | 8 పేజీలు | వెల : 5.00

### కొవిడ్ విజృంభణ నేపథ్యంలో...

# కేంద్రం కీలక నిర్ణయం

## దివ్యాంగులు, గర్భిణిలకు వర్క్ ఫ్రం హెూం వెసులుబాటు



ఢిల్లీ: కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోవిడ్ 19 పరిస్థితిని సమీక్షించారు. కరోనా కేసులు వేగంగా విస్తరిస్తున్నందున కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా దివ్యాంగులు, గర్భిణిలు ఇంటి నంచే విధులు నిర్వహించేలా వర్క్ ఫ్రం హెూమ్ వెసులుబాటును కల్పిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. అలాగే, కరోనా కేసులు అధికంగా నమోదైన ప్రాంతాలను కంటైన్మెంట్ జోన్లను గుర్తించి అయా అధికారులకు కూడా వర్క్ ఫ్రం హెూమ్ కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. కంటైన్మెంట్ జోన్ను పూర్తిగా ఎత్తివేశాకనే, కార్యాలయాలకు రావాలని కేంద్ర సర్కార్ సూచించింది. మరోవైపు, దేశంలో కరోనా ఇన్ఫెక్షన్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. అన్ని రాష్ట్రాల నుంచి రికార్డు స్థాయిలో కోవిడ్ 19 కేసులు బయటకు వస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో, పెరుగుతున్న ఇన్ఫెక్షన్ కేసులను అరికట్టడానికి ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుంటోంది. అయినప్పటికీ ఆరోగ్య మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం, ఈ రోజు దేశవ్యాప్తంగా 1.59 లక్షల కొత్త కేసులు నమోదయ్యాయి. యాక్టివ్ కేసుల సంఖ్య 5.90 లక్షలు దాటింది. పెరుగుతున్న కరోనా కేసుల దృష్ట్యా ప్రధాని నరేంద్ర మోడీ సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా కరోనా కట్టడిలో భాగంగా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులను ప్రధాని కోరారు. కొత్త వేరియంట్ ఒమిక్రాన్ దృష్ట్యా, మరింత జాగ్రత్త వహించాల్సి అవసరం ఉందన్నారు. మహమ్మారిపై పోరాటం అప్పుడే ముగియలేదన్న ప్రధాని.. కోవిడ్ 19 సురక్షిత పద్ధతులకు కట్టుబడి ఉండవలసిన అవసరం చాలా ముఖ్యమన్నారు. ఇందులో భాగంగా అవసరమైన మెడిసిన్స్, ఆక్సిజన్ అందుబాటులో ఉంచాలని ప్రధాని సూచించారు. మరోవైపు, 100 శాతం రెండు డోసుల వ్యాక్సినేషన్ పూర్తి చేయాలన్నారు. భారతదేశంలోని 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి ఇప్పటివరకు (మిగతా 2లో..)

## పూలే అంబెద్కర్ రాజ్యాధికార సమితి నూతన సంవత్సర క్యాలెండర్ మరియు మాక్ అసెంబ్లీ ప్రచార ఫ్లెక్సీలు ఆవిష్కరించిన

### పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె. శివ భాగ్యారావు






హైదరాబాద్ , జనవరి 09, ప్రజాపాలన: సమసమాజ స్థాపనకు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆశయాలపట్ల బహుజనుల కు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి రాబోయే మాకు అసెంబ్లీలో ప్రజాప్రతినిధులుగా వారి పాత్ర ఎలా ఉండాలి ప్రజా సమస్యల పట్ల ఎలా స్పందించాలి అనే విషయాల మీద వర్క్షాప్ నిర్వహించిన తదనంతరం పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) నూతనసంవత్సర క్యాలెండర్ క్యాలెండర్ తో పాటుగా PARSమాక్ అసెంబ్లీ ప్రచార ఫ్లెక్సీలు కూడా ఆవిష్కరించిన నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న విజయవాడలోని జరగబోయే మాక్ అసెంబ్లీని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో బహుజనులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా మాక్ అసెంబ్లీలో ఆయామంత్రులు, తమశాఖల బిల్లులు, ఏవిధంగా ప్రవేశపెట్టాలి,ప్రాముఖ్యాతా అంశాల పై చర్చించారు. ఈ రాష్ట్రాన్ని రెండు కులాలు మాత్రమే పరిపాలిస్తూ ఉన్నాయని, ఈ సందర్భంగా పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఐతె రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు రాజ్యాంగ ఫలాల్లో తమ కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాగాలని నిర్ణయించారు. రవాణాశాఖ, ఆరోగ్యశాఖ, మైనార్టీశాఖ, టెక్నాలజీ శాఖ, (మిగతా 2లో..)

### తీరంలో వేడి పుట్టించిన వలల లోల్లి..

## చల్లబడిందా? రచ్చకు దారితీసిందా..?



విశాఖపట్నం: విశాఖతీరంలో రచ్చకు కారణమైన రింగు వలల వివాదానికి.. పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఫైట్ సీన్ నుంచి చర్చల వరకు వచ్చింది. మత్స్యకారుల పంచాయితీ. ఈనెల 20లోపు దీనికొక సామరస్యమైన పరిష్కారం లభిస్తుందని మంత్రి సీదిర అప్పలర్రాజు చెప్పారు . ఇప్పటికే దీనిపై కమిటీ వేశామనీ.. గతంలో మాదిరి.. ఏ ఇబ్బంది లేకుండా వేటకు వెళ్లేలా చర్యలు తీసుకుంటుందనీ చెప్పారు.విశాఖ కలెక్టరేట్లో రింగ్ వలల వివాదాన్ని పరిష్కరించేందుకు రంగంలోకి దిగిన ప్రభుత్వం.. ఎట్టకేలకు సఫలీకృతమైనట్టే కనిపిస్తోంది. మంత్రులు కన్నబాబు, సీదిరి అప్పల్రాజు, అవంతి శ్రీనివాస్తోపాటు ఎంపీ విజయ సాయిరెడ్డి.. కీలక సమావేశం నిర్వహించారు. అటు మత్స్యకారులతో, ఇటు అధికారులతో మాట్లాడి.. సమస్య పరిష్కారంపై చర్చించారు. (మిగతా 2లో..)

## రమేష్ బాబు అంత్యక్రియలు పూర్తి..



హైదరాబాద్ : సూపర్ స్టార్ కృష్ణ పెద్ద కుమారుడు.. మహేష్ బాబు సోదరుడు ఘట్టమనేని రమేష్ బాబు (56) మృతితో టాలీవుడ్?లో విషాదఛాయలు అలుముకున్నాయి. కొంతకాలంగా రమేష్ బాబు కాలేయ సంబంధిత వ్యాధితో బాదపడుతున్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించడంతో ఆయనను కుటుంబ సభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే రమేష్ బాబు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. రమేష్ బాబు మృతి పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.మరోవైపు సూపర్ స్టార్ మహేష్ కరోనా బారిన పడడంతో కడసారి అన్నను చూసుకోలేని పరిస్థితిలో ఉన్నారు. అన్న మరణంతో మహేష్ బాబు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. అన్నను కడసారి చూసుకోలేని పరిస్థితిలో ఉన్న మహేశ్ను ఓదార్చుతున్నారట మహేష్ వైఫ్ నమ్రత. ఎప్పుడూ వీడియో కాల్ చేస్తూ.. మహేష్తో మాట్లాడుతూ.. ఆయనలో ధైర్యం నింపుతున్నారట నమ్రత. అంతేకాదు అంత్యక్రియల్లో మహేష్ లేని లోటును తీర్చేందుకు కూడా ప్రయత్నించారు నమ్రత. రమేష్ బాబు భార్య, పిల్లల్ని ఓదార్చుతూ.. వారికి తోడుగా ఉన్నారు.రమేష్ బాబు అంత్యక్రియలు పూర్తయ్యాయి. జూబ్లీ హిల్స్?లోని మహాప్రస్థానంలో నిర్వహించిన రమేష్ బాబు అంత్యక్రియల్లో ఘట్టమనేని (మిగతా 2లో..)

## ఆత్మకూరులో ఉద్రిక్తత..





కర్నూలు : కర్నూలు జిల్లా ఆత్మకూరులో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇరు వర్గాల మధ్య జరిగిన గొడవ ఉద్రికత్తకు కారణంగా మారింది. శనివారం సాయంత్రం జరిగిన గొడవ చివరికి పోలీస్టేషన్ ముట్టడికి కారణంగా మారింది. ఆందోళనలకు కంట్రోల్ చేసేందుకు పట్టణంలో పోలీసులు 144 సెక్షన్ విధించారు. పోలీస్టేషన్ ముట్టడించి ఓ వర్గంవారిని చెదరగొట్టేందుకు పోలీసులు చేసిన ప్రయత్నాలు విఫలయ్యాయి. ఓ సమయంలో పోలీసులపైకి రాళ్లతో దాడికి దిగారు. పోలీస్ స్టేషన్ కాంపౌండ్ లోనే అనేక వాహనాలు దగ్ధమయ్యాయి. అదనపు బలగాలను మెూహరించారు. పోలీస్ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.పలువురు పోలీసులు కూడా గాయాలపాలయ్యారు. పరిస్థితిని దారిలోకి తెచ్చేందుకు ఒక వర్గానికి పోలీసులు హామీ ఇవ్వడంతో కాస్త సద్దుమణిగింది. (మిగతా 2లో..)



### ఏపీలో చాప కింద నీరులా విస్తరిస్తున్న కరోనా

అమరావతి: రాష్ట్రంలో కరోనా చాప కింద నీరులా విస్తరిస్తోంది. కొవిడ్ కేసులు రోజురోజుకూ రెట్టింపవుతున్నాయి. జిల్లాల్లో కేసుల సంఖ్య పదుల నుంచి వందలకు చేరుతోంది. రాష్ట్రంలో రోజువారీ కేసుల సంఖ్య వందల నుంచి వెయ్యికి పైగా నమోదవుతున్నాయి. అయినా ఆరోగ్యశాఖ నిర్లక్ష్యాన్ని వీడటం లేదనే విమర్శలు వస్తున్నాయి. గడిచిన 24 గంటల్లో ఏపీలో కొత్తగా 1,257 కరోనా కేసులు నమోదయ్యాయి. ఈ రోజు నమోదయిన కేసులతో కలిపి రాష్ట్రంలో మొత్తం 20,81,859 కరోనా కేసులు చేరాయి. 24 గంటల్లో కరోనాతో ఇద్దరు మృతి చెందారు. ఇప్పటివరకు కరోనాతో 14,505 మంది మృతి చెందారు. ప్రస్తుతం ఏపీలో 4,774 కరోనా యాక్టివ్



## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నూతన సంవత్సర క్యాలెండర్ మరియు మాక్ అసెంబ్లీ ప్రచార ఫ్లెక్సీలు ఆవిష్కరించిన పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె.శివ భాగ్యారావు










**(మొదటి పేజీ తరువాయి)**
సమాచారశాఖ ల బిల్లులపై ఈ సందర్భంగా చర్చ జరిగింది ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఏపీ స్టేట్ ఇంచార్జ్ సిడబ్ల్యుసి మెంబర్ గూడూరు సీతామహాలక్ష్మీ , స్నేహాటీవీ ఎండీ కటికల క్రాంతి కుమార్, సీడబ్ల్యూసీ మెంబర్ డాక్టర్ పి.పరమశివన్, ఏపీ వైస్ ప్రెసిడెంట్ నమ్మి అప్పారావు, బాపట్ల అంబేద్కర్ టీవీ కంటెంట్ ఓనర్ గురజాల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గుంజి. నరసింహారావు, రాష్ట్ర కో ఆర్డినేటర్ డా. జి.మురళి కృష్ణ పొన్నూరు ఫార్మర్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ టి.ప్రతాప్ కుమార్ , కాగిత వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహనరెడ్డి పాదయాత్ర పూర్తయి నేటికి మూడేళ్ళైన సందర్భంగా వేడుకలు



అమరావతి జనవరి 9 ప్రజా పాలన ప్రతినిధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇ గతంలో రాష్ట్ర మొత్తం పాదయాత్ర చేశారు ఆ పాదయాత్ర ఇప్పటికీ మూడేళ్లయినా సందర్భంగాతాడేపల్లిలో పార్టీ కేంద్ర కార్యాల యం లో నిర్వహించిన వేడుకలలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండి తోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ వేడుకలలో భాగంగాముఖ్య నాయకులు భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవా దాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ,ఎమ్మెల్సీలు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ,లేళ్ళ అప్పిరెడ్డి ,ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ,పలు కార్పొరేషన్ ల చైర్మన్లు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రమేష్ బాబు అంత్యక్రియలు పూర్తి..

**(మొదటి పేజీ తరువాయి)**
కుటుంబసభ్యులు, పలువురు సినీ ప్రముఖులు పాల్గొని రమేష్ బాబుకు తుది వీడ్కోలు పలికారు. ఆయన ఆకస్మిక మరణంతో సినీ పరిశ్రమ శోకసంద్రంలో మునిగిపోయింది. రమేష్ మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

## చల్లబడిందా? రచ్చకు దారితీసిందా..?

**(మొదటి పేజీ తరువాయి)**
రింగ్ వలలను శాశ్వతంగా నిషేధించాలనీ సాంప్రదాయవలల్ని వినియోగించే పెదజాలరిపేట వాసులు కోరారు. అయితే, 8 నాటికన్ మైళ్ల తర్వాత ఫిషింగ్‌కి అనుమతించాలని రింగ్ వలలు ఉపయోగించే మంగమారిపేట, ఎండాలజాలరిపేట మత్స్యకారులు విజ్ఞప్తి చేశారు. దీంతో, ఇరువర్గాలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టింది ప్రభుత్వం. దీనిపై ఫిషరీస్, పోలీస్ ఉన్నతాధికారులతో.. ఓ కమిటీని కూడా ఏర్పాటు చేసింది.విశాఖ తీరంలో కొన్నేళ్లుగా సాంప్రదాయ వలలు వర్సెస్ రింగ్ వలల వివాదం%ా% మత్స్యకార గ్రామాల మధ్య చిచ్చురేపుతోంది. తాజాగా ఎండాల జాలరిపేట, మంగామారిపేట, పెదజాలరిపేట మత్స్యకారుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. సముద్రంలో వార్‌ను తలపించేలా ఫైట్ సీన్ కొనసాగింది. పరస్పరం దాడులు చేసుకున్నారు మత్స్యకారులు. పోలీసులు 144 సెక్షన్ విధించి గొడవ సద్దుమణిగేలా చేశారు. కొన్ని రోజులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా ఆపేశారు. దీంతో, సమస్యను పరిష్కరించాలని నిర్ణయించిన సర్కార్.. అధికారులు, మంత్రులను రంగంలోకి దింపింది. ఇరువర్గాలనూ ఒప్పించేలా పరిష్కారం సూచించేందుకు ప్రయత్నిస్తోంది.

## వనమా రాఘవను కఠినంగా శిక్షించాలి

### జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ వేమూరి శంకర్ గౌడ్

బోనకల్, జనవరి 9 ప్రజా పాలన ప్రతినిధి:జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ వేమూరి శంకర్ గౌడ్ ,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ తాళ్లూరి శ్రీ రామ్ ,విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సంపత్ నాయక్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో పాల్వంచ పట్టణంలో రామకృష్ణ కుటుంబం మృతికి కారణంగా ఆదివారం నియోజకవర్గం విద్యార్థి విభాగ కార్యనిర్వాహక సభ్యుడు గంధం ఆనంద్ ఆధ్వర్యంలో బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో విద్యార్థులతో కలిసి రామకృష్ణ కుటుంబానికి కొవ్వతులతో నివాళ్లు అర్పించి, ర్యాలీ నిర్వహించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని,ఇందులో బాగంగా నియోజకవర్గ విద్యార్థి విభాగ కార్యనిర్వాహక సభ్యుడు గంధం ఆనంద్ మాట్లాడుతూ రామకృష్ణ మృతికి కారకుడైన కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కుమారుడు రాఘవ్ నీ కటినంగా శిక్షించాలని జనసేన పార్టీ తరుపున నుండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామకృష్ణ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ,మళ్ళీ ప్రజలు ఇలాంటి ఆత్మహత్యలకు పాల్పడ కూడదని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు గంధం వంశీ, కనకపూడి నాగరాజు,మనోజ్ ,రాకేష్, వేణు,విష్ణు ,సిద్దు, పండు, తదితరులు పాల్గొన్నారు.

## చిర్ర రామారావు జ్ఞాపకార్ధంగా పేదలకు దుప్పట్ల పంపిణీ



బోనకల్ జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని బోనకల్ గ్రామ నివాసి అయిన చిర్ర పుల్లారావు వారి తండ్రిగారైన చిర్ర రామారావు నాలుగో వర్ధంతి సందర్భంగా వారి కుమారులు తన తండ్రి గారి జ్ఞాపకార్ధంగా ఆదివారం రోజున రోడ్డు పక్కన నివశిస్తున్నా పేద కుటుంబం వారు చలితో ఇబ్బందులు పడుతున్నారని, స్పందించి దుప్పట్లు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ మా తండ్రి గారి మొదటి సంవత్సరం వర్ధంతి నుంచి మానసిక వికలాంగులకు దుప్పట్లు మరియు భోజన సదుపాయం చేస్తున్నాను. కావున ప్రతి ఒక్కరూ ఇలాంటి పేద వారికి మంచి సేవ కార్యక్రమాలు చేసి వారి యొక్క ఆశీస్సులు పొందటం వలన మనకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. దుప్పట్లు పంచి ఇటువంటి మంచి కార్యక్రమం చేసిన పుల్లారావు కు వారు అభినందించారు.

# కేంద్రం కీలక నిర్ణయం

**(మొదటి పేజీ తరువాయి)**
3,623 కొత్త కరోనా వైరస్ ఒమిక్రాన్ కేసులు నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. కొత్త వేరియంట్ ఒమిక్రాన్ సోకిన 1,409 మంది రోగులు ఇప్పటివరకు నయమయ్యారు. మహారాష్ట్ర, ఢిల్లీలో అత్యధికంగా ఒమిక్రాన్ కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో 1009 ఒమిక్రాన్ వేరియంట్ కేసులు ఉన్నాయి. ఢిల్లీలో 513 కేసులు ఉన్నాయి.అటు వివిధ రాష్ట్రాల్లోనూ కరోనా పాజిటివ్ కేసుల గణనీయంగా నమోదవుతున్నాయి. కర్ణాటకలో 441, రాజస్థాన్‌లో 373, కేరళలో 333, గుజరాత్‌లో 204, తమిళనాడులో 185, హర్యానాలో 123, తెలంగాణలో 123, ఉత్తరప్రదేశ్‌లో 113, ఒడిశాలో 60, ఆంధ్రప్రదేశ్‌లో 28, 27 పంజాబ్, పశ్చిమ బెంగాల్‌లో 27, గోవాలో 19, అస్సాంలో 9, మధ్యప్రదేశ్‌లో 9, ఉత్తరాఖండ్‌లో 8, మేఘాలయలో 4, అండమాన్ మరియు నికోబార్‌లో 3, చండీగఢ్‌లో 3, జమ్మూ కాశ్మీర్‌లో 3, పుదుచ్చేరిలో 2, 1 లో ఛత్తీస్‌గఢ్‌లో హిమాచల్ ప్రదేశ్‌లో 1, లడఖ్‌లో 1, మణిపూర్‌లో 1 ఒమిక్రాన్ కేసులు ఉన్నాయి.కోవిడ్ 19 కేసుల పెరుగుదల మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ అత్యంత యాక్టివ్ కేసులతో మొదటి రెండు రాష్ట్రాల జాబితాలోకి వచ్చింది. రాష్ట్రంలో యాక్టివ్‌గా ఉన్న కరోనా రోగులు 51,000 మందికి పైగా ఉన్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం, పశ్చిమ బెంగాల్‌లో 51,384 యాక్టివ్ కేసులు ఉన్నాయి. యాక్టివ్‌గా ఉన్న రోగుల సంఖ్య 1,45,198గా ఉన్న మహారాష్ట్ర తర్వాత పశ్చిమ బెంగాల్ రెండవ స్థానంలో ఉంది. దేశంలో నడుస్తున్న మూడో వేవ్ కరోనా స్థాయి ఒక్క రోజులో 8 లక్షల కేసులకు చేరుకుంటుంది. కాన్పూర్‌కి చెందిన ప్రొఫెసర్ మనీంద్ర అగర్వాల్ ప్రకారం, కరోనా మూడవ వేవ్ వచ్చే నెల ప్రారంభంలో లేదా కొంచెం ముందుగానే దాని గరిష్ట స్థాయికి చేరుకుంటుంది. దేశంలో రోజుకు 4 నుంచి 8 లక్షల కేసులు నమోదవుతాయని ఒక అంచనా. అదే సమయంలో, ప్రొఫెసర్ మాట్లాడుతూ.. మార్చి మధ్య నాటికి, భారతదేశంలో మహమ్మారి థర్డ్ వేవ్ ఎక్కువ లేదా తక్కువ ముగియాలని అన్నారు.

## రైతుబంధుతో రైతుల ఇండ్లల్లో పండుగ వాతావరణం

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 09 జనవరి ప్రజాపాలన : రైతుబంధుతో రైతుల ఇండ్లల్లో పండుగ వాతావరణం నెలకొందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ అధ్యక్షతన మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాదిరీగ శ్రీకాంత్ రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు నాయబ్ గౌడ్, పట్లూరు రైతుబంధు అధ్యక్షుడు గొల్లముసలి అశోక్ ఆధ్వర్యంలో రైతుబంధు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి రైతు వేదిక వరకు 12 ఎడ్ల బండ్లతో డప్పు వాయిద్యాలు నృత్యాలతో కొనసాగిన ఊరేగింపులో ఎమ్మెల్యే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రైతుల ఖాతాలలో రైతుబంధు డబ్బులు పడటంతో వారం రోజుల ముందే గ్రామ గ్రామాన సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొన్నదని అన్నారు. పంటకు పెట్టుబడి సాయంగా 63 లక్షల కుటుంబాలకు రైతు బంధు పథకం ద్వారా ఇప్పటివరకు దఫాల వారీగా యాభై వేల కోట్లు రైతులకు అందించిన ఘనత కెసిఆర్ దని అన్నారు.రైతుభీమా, ఉచితకరెంటు, సాగునీరు, రైతుబంధు వంటి పథకాల అమలు కోసం అధిక మోతాదులో వ్యవసాయ రంగానికి ఖర్చుచేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మధుకర్, ఎంపిపి భట్టు లలిత రమేష్, జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మర్పల్లి సొసైటీ చైర్మన్ ప్రభాకర్ గుప్తా, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు రామేశ్వర్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గరాం మండల కేంద్రం లో రైతుబంధు ఉత్సవాలు..: ఎంపీపీ బాదినేని రాజమణి

జగిత్యాల, జనవరి, 09 (ప్రజాపాలన ప్రతినిధి): బుగ్గరాం మండల కేంద్రం లో రైతుబంధు ఉత్సవాల్లో బుగ్గరాం మండల ఎంపీపీ బాదినేని రాజమణి పాల్గొన్నారు. ఎంపీపీ బాదినేని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందనీ ఈ విషయాన్ని ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ వారు కూడా ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి పథకం లేదని



అభినందించడం జరిగిందనీ కేంద్ర ప్రభుత్వం కూడా గొప్ప పథకం గా భావించి రాష్ట్రాల్లో అమలు చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రైతుబంధు ద్వారా 50 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని, ఇలాంటి రైతులను ఆదుకునే గొప్ప పథకాలు చేస్తున్న ముఖ్యమంత్రి కి నియోజకవర్గ రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. నూతనంగా ఏర్పాటు అయిన బుగ్గరాం మండలాన్ని తెలంగాణరాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వరన్న నాయకత్వంలో చాలా వరకు అబివృద్ది చేసుకున్నామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మూల సుమలత-శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ జోగినిపెల్లి సుసెంధర్, ఎంపీపీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహమాన్, రైతు బంధు మండల అధ్యక్షులు తాండ్ర సత్యనారాయణ రావు, టిఆర్ఎ స్ పార్టీ మండల అధ్యక్షులు గాలిపెల్లి మహేష్, వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీలు రైతులు, నాయకులు వ్యవసాయ శాఖ అధికారులు అక్షయ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జయంతి హాస్పిటల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ,నరసరావుపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు





నరసరావుపేట. ప్రజాపాలన :వినుకొండ పట్టణంలోని కారంపూడి రోడ్ లోగల ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదురు డా" కాకాని వెంకట సురేంద్ర , కందుల రాము లిజయతి హాస్పిటల్‌లి నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు , మాజీ ఎమ్మెల్యే యాలమందరావు మరియు నాయకులు.

## కడియాల ఇంటికి టీడీపి రాష్ట్ర నేతలు



నరసరావుపేట. ప్రజా పాలన : నరసరావుపేట పట్టణంలో ప్రముఖ వైద్యులు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు ఇంటికి ఆదివారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మరియు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు విచ్చేసి ప్రత్యేక ఆతిథ్యాన్ని స్వీకరించారు. నగరికల్ మండలం కుంకలగుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన వారికి డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యుల మర్యాద పూర్వక ఆహ్వానం మేరకు వారి ఇంటికి రావడం జరిగింది. ఈ సందర్భంగా.... రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై చర్చించారు భవిష్యత్తులో అందరూ ఏకతాటిపై వచ్చి రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసే దిశగా అడుగులు వేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు... నాగోతు శౌరయ్య, రావెల సత్యనారాయణ, టీడీపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము, ప్రముఖ వైద్యులు డాక్టర్ కొండపల్లి వేంకటేశ్వరరావు, యెనిగండ్ల మధుసూదన రావు, పువ్వాడ సూర్యనారాయణ, చేకూరి కోటేశ్వరరావు, బండ్ల రామ్ చంద్, యలవర్తి వరబాబు, శ్రీ రామినేని సుధీర్, కడియాల లలిత్ సాగర్, కడియాల వేణు గోపాల్, చెరుకూరి ఫణి కోనికినేని బ్రహ్మేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఉద్రిక్తత..

**(మొదటి పేజీ తరువాయి)**
భారీ ఎత్తున పోలీసులు ఆత్మకూరు కు తరలి వచ్చాయి. పట్టణమంతా కలియతిరిగారు కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జరిగిన ఘటనపై బాధితులను పరామర్శించేందుకు నిజానిజాలను తెలుసుకునేందుకు కర్నూలు నుంచి ఆత్మకూరు వెళుతుండగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. మొత్తం మీద ఆత్మకూరులో పరిస్థితి కొంత కంట్రోల్ లోకి వచ్చింది.

### ఏపీలో చాప కింద నీరులా విస్తరిస్తున్న కరోనా

**(మొదటి పేజీ తరువాయి)**
కేసులున్నాయి. కరోనా నుంచి 20,62,580 మంది కోలుకున్నారు. జిల్లాల్లో ప్రభుత్వం చేసే టెస్టుల కంటే ప్రైవేటు ల్యాబ్స్ చేసే టెస్టులు అధికంగా ఉన్నాయిచాలా మంది కరోనా అనుమానితులు ప్రైవేటు ల్యాబ్స్‌లో పరీక్ష చేయించుకుని పాజిటివ్ నిర్ధారణ కాగానే సాధారణ మందులు వాడేస్తున్నారు. దీని వల్ల కొన్ని వేల కేసులు ప్రభుత్వం దృష్టిలోకి రావడం లేదు. ఈ నిర్లక్ష్యమే అత్యంత ప్రమాదకరంగా మారుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.



## 2022 జనసేన పార్టీ క్యాలెండర్ను ఆవిష్కరించిన వెంకట శివన్నారాయణ

బాపట్ల ప్రజాపాలన :బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి నామన లివెంకట శివన్నారాయణలి ఆధ్వర్యంలో 2022 జనసేన పార్టీ క్యాలెండర్ను ఆవిష్కరించిడం జరిగింది, ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, గోగన ఆదిశేషు, ఆరమల్ల సుజిత్, కొట్రా మణికంఠ, షేక్ ఆసిఫ్ బి.సాంబశివరావు, క్రాంతి, సుభాని, యలమంద తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## పేస్కేల్ అమలుపై సచివాలయ ఉద్యోగుల ధర్నా



భీమవరం జనవరి 9 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం పట్టణంలో ఆదివారం సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. భీమవరం మున్సిపల్ కార్యాలయంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ మరియు సచివాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి మహాత్ముని విగ్రహం వద్ద కూర్చుని తమ నిరసన తెలియజేశారు. సచివాలయ ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. గ్రామ , వార్డు సచివాలయ ఉద్యోగుల యొక్క డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. సచివాలయాలలో పనిచేసే మహిళలు, యువత అందరూ కలసి ఈనిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగి తోట కిరణ్ కుమార్ మాట్లాడుతూ 2 సంవత్సరాలు పూర్తి చేసుకొని అర్హత కలిగిన వారందరిని ప్రొబేషన్ పూర్తిచేసి అదేరోజు నుండి పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పిఆర్సీ 2015 ప్రకారం జూనియర్ పేస్కేల్ రూ.16,400 అమలు చేయాలని 2 నోషనల్ ఇంక్రిమెంట్లు, 4 డిఏలను ఇవ్వాలని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పిఆర్సీ 2021లో తమకు రూ. 25,940 మాస్టర్ పేస్కేల్ అమలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రొబేషన్ ఆలస్యం అయినందున ప్రొబేషన్ 31-01-2022 వ తేదీ లోపు పూర్తిచేసి తమకుకూడా కొత్త పే స్కేల్ జనవరి నుండి వర్తించేలా ఆదేశాలు ఇవ్వాలని, అక్టోబర్ మాసంనుండి రావాల్సిన జీతం అరియర్స్ రూపంలో తప్పనిసరిగా ఇవ్వాలని పలువురు సచివాలయ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గెద్దాడ వెంకట సత్యనారాయణ మూర్తి, ఇంజేటి రమేష్, ప్రదీప్ కుమార్, రాజేష్, స్వర్ణలత ,ఆదిలక్ష్మి ,భారతి, రోజా తదితర సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ టు వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనలు



గుడివాడ, : ఎన్టీఆర్ టు వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని, కొడాలి చిన్ని సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా, లింగవరం రోడ్డు లోని కె కన్వెన్షన్ ప్రాంగణంలో ఈనెల 11వ తేదీ నుండి జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనలు ప్రారంభం అవుతాయని గుడివాడ వైసిపి నాయకులు తెలియచేశారు. 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు సంక్రాంతి సంబరాలు జరుగుతాయని పార్టీ నాయకులు తెలిపారు. సంబరాల్లో పాల్గొనే ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వైసిపి నేతలు తెలియచేశారు.

## సినీ హీరో ఘట్టమనేని రమేష్‌బాబు మృతి బాధకరం: శివాజీ



గుడివాడ : హీరో మహేశ్‌బాబు సోదరుడు అనేక చిత్రలలో హీరోగా నటించి ప్రేక్షకుల గుండెలలో చిరస్థాయిగా నిలిచిన సూపర్ స్టార్ కృష్ణ పెద్దకుమార్డు ఘట్టమనేని రమేష్‌బాబు మృతి అభిమానులకు ఎంతో బాధరకమాని సూపర్‌స్టార్ మహేశ్‌బాబు ఫాన్సు అసోసియేషన్ అధ్యక్షుడు వి.శివాజీ అన్నారు. ఆదివారం స్థానిక శ్రీలేఖ హొటల్ సమీపంలో మహేశ్‌బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు శివాజీ ఫ్రెండ్ సర్కిల్ పంతగాని సురేష్ అధ్యర్యంలో సీనీ హీర్ రమేష్‌బాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు ్ళ అర్పించారు. ఈ సందర్బంగా శివాజీ మాట్లాడుతూ రమేష్‌బాబు నటించిన 10 చిత్రాలు ప్రజలకు ఎంతో అనందని కలిగజేశాయన్నారు. నిర్మాతగా ఎన్నో చిత్రలను నిర్మించిన అయన అనారోగ్యంలో మృతి చెందడం బాధకరమన్నారు. ఈకార్యక్రమంలో మహేశ్‌బాబు ఫ్యాన్స్ కఠారి రాంబాబు, స్టికరింగ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమ క్యాలెండర్ ఆవిష్కరణ



అమలాపురం జనవరి 9 :ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తూర్పుగోదావరి జిల్లా కమిటీ ముద్రించిన 2022 ఉద్యమ క్యాలెండర్ ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు పినిపే విశ్వరూప్ గారు ఈరోజు అమలాపురం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ క్యేలెండర్ ఆవిష్కరణలో లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు మరియు జిల్లా కమిటి సభ్యులు అమలాపురం ఉప్పలగుప్తం %గ్గాజ% సభ్యులు పందిరి శ్రీహరిగోపాల్ గెడ్డం సంపదరావు %ఎఝా%నాయకులు చెల్లి బోయిన శ్రీను ఉంద్రు వెంకటేష్ ములపర్తి సత్యనారాయణ అమలాపురం వైస్ ఎంపిపి పొలమూరి బాలకృష్ణ వివిద గ్రామాల సర్పంచ్ లు తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.అనంతరం విశ్వరూఫ్ మాట్లాడుతూ వ్యవసాయకార్మిక సంఘం చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంఘం పోరాటాలు



ఉద్యమాలకు ఈకెలెటండర్ లో అనేక మంది ప్రముఖులు వ్యాపార సంస్థలు ప్రకటనటు ఇచ్చి సహకరిస్తున్నారని ప్రముఖ రాడార్ డైరెక్టర్ పరమట రాధాకృష్ణ అమలాపురం జెడ్ పి టి సి సభ్యులు శ్రీహరి గోపాల్ గారు వివిద గ్రామాల సర్పెంచ్ లు దళిత సంఘాల నాయకులు ఇసుకుపట్ల రఘుబాబు గెడ్డం సురేష్ బాబు నాగాబత్తులు ప్రసాదరావు అయితాబత్తులు ఉమా మహేశ్వరరావు లాంటి వారు కూడా ప్రకటనలు ఇచ్చి సంఘానికి ఆర్ధిక హర్దిక సహయ సహకారాలు అందించారని సహకరించిన వారందరికి ఉద్యమ అభినందనలు తెలియజేసారు

## జాబ్ క్యాలెండరును తక్షణమే ప్రకటించాలి




మొగల్తూరు, జనవరి 9 (ప్రజాపాలన ప్రతినిధి) : నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండరును తక్షణమే ప్రకటించాలని తెలుగుదేశం పార్టీ తరఫున టిఎన్ఎస్ఎఫ్ నరసాపురం నియోజకవర్గ అధ్యక్షుడు తాడివాడ రమేష్ బాబు డిమాండ్ చేశారు. మొగల్తూరు తెదేపా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల 30 వేల ఉద్యోగాలకు సంబంధించిన ప్రభుత్వ జాబ్ క్యాలెండరును తక్షణమే ప్రకటించాలని, ఏపీపీఎస్సీని ప్రక్షాళన చేయాలని, ఏపీపీఎస్సీలో జరిగిన అవకతవకలపై ఉన్నత స్థాయి విచారణ కమిటీని నియమించి అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్ ను తక్షణమే విడుదల చేయాలని ఆయన అన్నారు. ఎంతో కాలంగా నిరుద్యోగులు ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీని తక్షణమే ప్రకటించాలని, విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని పై సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టిఎన్ఎస్ఎఫ్ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని లేనిపక్షంలో నిరుద్యోగులతో పాదయాత్ర నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మొగల్తూరు మండల తెదేపా అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు పి.చంద్రశేఖర్, జి. నవీన్, నియోజకవర్గ బీసీసెల్ ప్రధాన కార్యదర్శి పాలా రాంబాబు, టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు ఇ. జగదీష్, ప్రధాన కార్యదర్శి పి.శివప్రసాద్, కార్యదర్శి వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్బంగా కోడిపందెలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం



కారంపూడి...జనవరి09...ప్రజాపాలన... ప్రతినిధి :సంక్రాంతి సందర్భంగా గురజాల రూరల్ పరిధిలో ఎవరైనా కోడిపందెలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గురజాల రూరల్ సిఐ వై. అచ్చయ్య తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో కారంపూడి ఎస్ఐ వి. బాలకృష్ణ తో కలిసి రూరల్ సిఐ అచ్చయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐ అచ్చయ్య మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివరైనా ఉపేక్షించేపనే లేదని అసాంఘిక కార్యక్రమలకు పాల్పడే వారి పై చట్ట పరమైన చర్యలు తప్పవని ఆయన అన్నారు. గురజాల రూరల్ పరిధిలోని ప్రజలకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని గ్రామాలలో గొడవలు సృష్టించేవారు అసాంఘిక కార్యక్రమలు నడిపేవారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటువంటివారి సమాచారన్ని పోలీసులకు అందజేయాలని సమాచార వివరాలను గొప్యంగా ఉంచుతామని అయన అన్నారు. ఇప్పటికే జిల్లా ఎస్పి ఆదేశాల మెరకు గతంలో పేకాట, కోడిపందెలు, జూదం కేసులు ఉన్నవారిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగిందని అయన తెలిపారు. కారంపూడిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం జరిగిందని అయన అన్నారు. ప్రజలు శాంతిభద్రతలకు కృషి చేస్తున్న పోలీస్ శాఖకు సహకరించాలని అయన కోరారు.

## గోనె సంచులు డీలర్స్ హక్కు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జనవరి 09:ఖాళీ గోనె సంచులు డీలర్స్ హక్కు అని రాష్ట్ర అధ్యక్షుడు మండాది వెంకట్రావు అన్నారు. బాపులపాడు, ఉంగుటూరు మండల డీలర్స్ అవగాహన సదస్సు హనుమాన్ జంక్షన్, సాయి గౌతమ్ టాలెంట్ స్కూల్ లో జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిధి గా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ డీలర్స్ వ్యవస్థ కొన్ని విధానాల వల్ల ఒడిదుడుకులు వస్తున్నాయని అన్నారు. గోనె సంచుల డీలర్ కే నని హై కోర్ట్ ఆర్డర్ ఇచ్చిందని చెప్పారు. సంచులను ప్రభుత్వం తీసుకుంటే సంచి కి 20 రూపాయిలు ఇవ్వాల్సిందేనని, డీలర్ ఆదాయం కోల్పోకుండా చూసే బాధ్యత రాష్ట్ర సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మరో ముఖ్య అతిధి కృష్ణా జిల్లా అధ్యక్షులు ముత్యాల శేషు మాట్లాడుతూ యం.యల్ ఎస్. పాయింట్ నుండి డీలర్ వేలిముద్ర వేసి కాటా మీద సరుకులు తెచ్చుకోవాలని గట్టిగా చెప్పారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ పసుపులేటి మాట్లాడుతూ డోర్ డెలివరీ లో డీలర్స్ ఎదుర్కొంటున్న సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళామని త్వరలో పరిష్కారం లభిస్తుందన్నారు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఐత కిషోర్ మాట్లాడుతూ డీలర్స్ ఐకమత్యం గా ఉంటే సమస్యలను పరిష్కరించుకోవడం సులువుగా ఉంటుందని చెప్పారు. ఈ సమావేశం లో మండల నాయకులు బాపులపాడు మండల అధ్యక్షుడు ఆర్నెపల్లి శేఖర్, ఉంగుటూరు మండల అధ్యక్షుడు సిహెచ్ జోజప్ప, చంద్రశేఖర్, నవీన్, మండల డీలర్స్ పాల్గొన్నారు.

## మిత్ర సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ ఎస్ జాన్ డేవిడ్ కు ఘన నివాళి




చిలకలూరిపేట:(ప్రజా పాలన) మంచినీటి ప్రధాత, పేద ప్రజల ఆశాజ్యోతి, మనసున్నా మారాజు, ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహనీయులని, నాయకులు కొనియాడారు. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఏఎంజి సంస్థ అధినేత స్వర్గీయ ఎస్ జాన్ డేవిడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. మిత్రసర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మిత్ర సర్వీస్ సొసైటీ అధ్యక్షులు కొంద్రముట్ల నాగేశ్వరరావు, సభ్యులు, లోక్ సత్తా పార్టీ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా, తాను నెలకొల్పిన ఎయంజి సంస్థ ద్వారా సేవ చేసిన ఆప్తుడు అయిన స్వర్గీయ యస్. జాన్ డెవిడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందదాయకం గా ఉందన్నారు. ఆయన చేసిన సేవలను చూసి పలువురు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఆయన బాటలోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన సేవలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నామని, ఇప్పటికి ఆయన సంస్థ ద్వారా కారోనా సమయములోసంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి చేస్తున్నారని వారి సేవలు వెలకట్టలేనిది అని అన్నారు. పేదలకు ఏ కష్టం వచ్చినా.... ఏ సమస్య వచ్చినా మేము ఉన్నామని ముందుకు వచ్చి పలువురు పేద ప్రజలకు సేవ చేస్తున్నారని అటువంటి వ్యక్తులను ఈరోజు స్మరించుకోవడం విశేషమని ఉద్ఘాటించారూ. లోక్ సత్తా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాదాసు భానుప్రసాద్, మిత్ర సర్వీస్ సొసైటీ ఉపాధ్యక్షులు బి.శ్రీను నాయక్, కార్యదర్శి దేవరకొండ నాగేశ్వరరావు, కోశాధికారి గుంజి బాలసుబ్రమణ్యం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రాచపూడి వెంకట్, కమిటీ సభ్యులు సలికి నేడి నాగరాజు, కొరివి రంగయ్య, లోక్ సత్తా పార్టీ సీనియర్ నాయకులు మురికిపూడి ప్రసాద్, బత్తుల శ్రీనివాస రావు తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ కె.వి.గోపాల కృష్ణ



బాపట్ల ప్రజాపాలన : బాపట్ల తహశీల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బాపట్ల తహశీల్దార్ ఆఫీసు ఆవరణలోని భవనాలను పరిశీలిస్తున్న నూతన తహసీల్దార్ కె.వి.గోపాల కృష్ణ.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**సోమవారం 10, జనవరి 2022**


## కొత్త పాఠకులు వస్తున్నారు!

ప్రస్తుత కరోనా సంక్షుభిత సమయంలో మాస్కులు, శానిటైజర్లకే కాదు పుస్తకాలకూ గిరాకీ పెరిగింది. కొత్త మాధ్యమాలు ఎన్ని వచ్చినా ఒంటరితనాన్ని వదిలించుకునేందుకు ఎక్కువ మంది పుస్తక పఠనం వైపే మొగ్గుచూపుతున్నారు. అది ఆలోచనలను విశాలం చేసే సీరియస్ సాహిత్యమైనా, మనసుకు ఊరట కలిగించే ఆధ్యాత్మిక రచనలైనా, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే జీవిత చరిత్రలైనా, మదిని ఉల్లాసపరిచే పాపులర్ లిటరేచర్ అయినా... తమ అభిరుచికి తగ్గ పుస్తకాలతో అన్ని తరాల పాఠకులు స్నేహగీతం పాడుకుంటున్నారు. ఆత్మీయ స్పర్శ కరువైన ఈ కష్టకాలంలో పుస్తకాన్ని గుండెలకు హత్తుకొని ఆ లోటును భర్తీ చేసుకుంటున్నవారూ లెక్కకు మించి ఉన్నారన్నది వాస్తవం. అందుకు తెలుగు రాష్ట్రాల్లో పుస్తక మహోత్సవాలకు లభిస్తున్న అమితాదరణే నిదర్శనం. హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శన పది రోజుల మురిపాన్ని అక్షర ప్రేమికులు ఇంకా మరువకముందే విజయవాడలో 32వ జాతీయ పుస్తక మహోత్సవానికి అమితాదరణ లభిస్తోంది. పాఠకుల నీరాజనాలూ అందుకుంటున్నది. కరోనా మూడోదశ వ్యాప్తి కారణంగా న్యూఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక ప్రపంచ పుస్తక ప్రదర్శనతో పాటు చెన్నై, భువనేశ్వర్ పండుగలు తాత్కాలికంగా రద్దు అయ్యాయి. దాంతో ఆపై కొనసాగాల్సిన జైత్రయాత్ర అకాలంగా వాయిదా పడినా, తెలుగు ప్రియులకు మాత్రం కొత్త ఏడాదిలో పుస్తకోత్సవం నూతనోత్సాహాన్నే మిగిలిస్తోంది. అన్నీ రంగాలను కుదిపేసిన కరోనా పుస్తకం ముందు మాత్రం మోకరిల్లిందంటే అతిశయోక్తి కాదు. ఇంత విపత్కాలంలోనూ నిర్వాహకుల అంచనాలకు మించి హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సుమారు నాలుగు లక్షలమంది సందర్శించారంటే మాటలు కాదు.! విజయవాడలోనూ ఆ సంఖ్య అంతకు తగ్గకపోవచ్చని ఒక అంచనా.! పైగా చుట్టుపక్కల జిల్లాల నుంచి సందర్శకుల తాకిడి తక్కువేమీ కాదు. మిగతారోజుల్లో కానరాని, అంత సులువుగా లభ్యంకాని పుస్తకాలన్నీ ఒకేచోట కొలువుదీరే అరుదైన సందర్భం కనుక ఆ మాత్రం సందోహమూ సహజమే.! అయితే, సాధారణ రోజులతో పోలిస్తే, సంఖ్యాపరంగా ఈ ఏడాది సందర్శకులు పలుచపడినట్లు అనిపిస్తున్నా, కొవిడ్ కల్లోల పరిస్థితుల్లోనూ అంతమంది సాహిత్య ప్రియులు సందర్శించడం సాధారణ విషయమేమీ కాదు.! పుస్తక ప్రదర్శనకు పోటెత్తుతున్న జన సందోహాన్ని బట్టి తెలుగు నాట పఠనాసక్తి పెరిగిందనడంలో సందేహం లేదు. అదీ డిజిటల్ యుగంలోనూ అచ్చు పుస్తకానికి ఆదరణ ఏమాత్రం తగ్గలేదనడానికి ఇదొక ఉదాహరణ. కాకుంటే, 'అక్కడికి వెళుతున్నవారంతా పుస్తక ప్రియులేనా! లేదా కోటప్పకొండ జాతరకు వెళ్లినట్టుగా సరదా కోసమో, సెల్ఫీలు దిగేందుకో పొలోమని పుస్తకాల పండుగకి బారులుతీరుతున్నారా.! వారిలో పుస్తకాలు కొంటున్నవాళ్లెందరు.?' వంటి అనుమానాలు కొందరికి కలిగే అవకాశం లేకపోలేదు. పుస్తకాల పండుగలో సెల్ఫీలు దిగడం, వాటిని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడం పరిపాటి. అంతమాత్రాన అదేదో దోషమనుకోవడానికి వీల్లేదు. అంతకుమించి పటాటోపం అస్సలే కాదు. సెల్ఫీల షేరింగ్ వల్ల ఈ సారి పుస్తక ప్రదర్శనకు మాంచి ప్రచారం లభించింది. పైగా అక్కడికి వస్తున్నవారెవరూ ఒట్టి చేతులతో తిరిగి వెళ్లడం లేదనడానికి పుస్తక విక్రయాలే రుజువు. హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో ఇదివరకెన్నడూ ముప్పై లక్షల రూపాయలకు మించని విశాలాంధ్ర పుస్తక అమ్మకాలు ఈ ఏడాది రూ. 34.75 లక్షలు వరకు సాగాయి. అదే స్టాలు విజయవాడ బుక్ ఫెయిర్‌లో ఇదివరకు పాతిక లక్షల వరకూ అమ్మితే, ఇప్పుడు రోజుకి మూడు లక్షల రూపాయల పుస్తకాలు విక్రయిస్తున్నట్టు ఆ సంస్థ జనరల్ మేనేజర్ మనోహర్ నాయుడు చెబుతున్నారు. "అదివరకు ఆరులక్షల రూపాయలు అమ్మడమే గగనమయ్యేది. ఈ సారి పదకొండు లక్షల రూపాయల వరకు సేల్స్ పెరిగాయని" పల్లవి ప్రచురణ సంస్థ నిర్వాహకులు చెప్పారు. ఛాయా ప్రచురించిన 'మై నేమ్ ఈజ్ చిరంజీవి', 'ఐదో గోడ', 'ఐదుకాళ్లమనిషి' తదితర పదహారు టైటిళ్లల్లో ఒక్క ప్రతి కూడా మిగల్లేదని సమాచారం. ఇదే బుక్ ఫెయిర్‌లో అన్వీక్షికి ప్రచురణలకు లభిస్తున్న ఆదరణను కళ్లారా చూసి, న్యూఢిల్లీకి చెందిన జైకో పబ్లికేషన్స్ సంస్థ, వాళ్లతో పుస్తకాల అనువాదానికి ఒప్పందం కుదుర్చుకునేందుకు ముందుకొచ్చిందని వినికిడి. ఇప్పటికీ మహాకవి శ్రీశ్రీ "మహాప్రస్థానం" సేల్స్‌లో తొలిస్థానంలో ఉంది. తెలుగు సాహిత్యంలో ఆణిముత్యాల్లాంటి రచనలుగా పేరున్న గోపీచంద్, తిలక్, రావిశాస్త్రి, కొ.కు, కేశవరెడ్డి, రంగనాయకమ్మ తదితరుల సాహిత్యానికి యువతరం బ్రహ్మరథం పడుతోంది. 'కన్యాశుల్కం' నాటకాన్ని కొని చదువుతున్నవాళ్లలో ముప్పై ఏళ్లలోపు వారే అధికమంటే అతిశయోక్తి కాదు. శప్తభూమి, ఒంటరి, మనోధర్మపరాగం, యారాడకొండ తదితర నవలలూ యువ మనసులను దోచాయి అనడంలో సందేహం లేదు. ఆ విధంగా, తెలుగు సాహిత్యాన్ని కొరగానిదిగా యువతరం భావిస్తుందనే అభిప్రాయాన్ని పుస్తక ప్రదర్శన కొట్టిపడేసింది. శిల్ప వైవిధ్యం, శైలిలో కొత్తదనం ఉంటే తప్పకుండా ఆ రచనకు మంచి ఆదరణ లభిస్తుందనడానికి బుక్‌ఫెయిర్‌లో అమ్ముడవుతున్న పుస్తకాలే సాక్ష్యం. ఈ ఏడాది పుస్తక ప్రదర్శనలో 18%--%40ఏళ్ల మధ్య వయస్కులు ఎక్కువ మంది కనిపించడం శుభపరిణామం. అయితే, వాళ్ల పఠనాసక్తులు భిన్నంగా ఉన్నాయి. నగర నేపథ్యం కలిగిన టీనేజర్లు ఇంగ్లీషు నవలలను ఎక్కువ ఇష్టపడుతుండటం గమనార్హం. అదీ క్రైమ్, థ్రిల్లర్, రొమాన్స్ వంటి కాల్పనిక సాహిత్యాన్ని వారు బాగా చదువుతున్నారు. అందులోనూ యుక్తవయసు అమ్మాయిల సంఖ్య ఎక్కువ కనిపించింది. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన వారు ప్రధానంగా తెలుగులో అమితాదరణ పొందిన అలనాటి ఆణిముత్యాల్లాంటి రచనలవైపే మొగ్గుచూపుతున్నారు. వినోద ప్రధానమైన కొన్ని పాపులర్ నవలలతో పాటు వ్యక్తిత్వ వికాస పుస్తకాలకు గతంతో పోలిస్తే ఆదరణ బాగా తగ్గింది. పైగా ఫలానా పుస్తకం చదివితే ఫలానా ప్రయోజనం కలుగుతుంది వంటి ఫక్తు వాణిజ్య ప్రచారంతో ముందుకొచ్చే పుస్తకాలను వాళ్లు అస్సలు ఇష్టపడటం లేదని చెప్పవచ్చు. ఇక బాలసాహిత్యానికి తిరుగేలేదు. బుక్ ఫెయిర్‌లో సాగే విక్రయాల్లో యాభై శాతం పిల్లల పుస్తకాలే ఉంటాయి. చాక్లెటో, ఐస్‌క్రీమో కొనివ్వడానికి వెనుకాడే తల్లితండ్రులు పిల్లలు అడిగిన ప్రతి పుస్తకాన్ని కొనివ్వడం పుస్తక మహోత్సవంలో కనిపించిన దృశ్యం. అది రేపటి సంస్కారవంతమైన సమాజ నిర్మాణానికి అంతర్లీనంగా దోహదపడే విషయమే.! చిన్నారుల్లోనూ అమ్మాయిలు 'డైరీ ఆఫ్ ఏ వింపీ కిడ్', 'హ్యారీ పోట్టర్' వంటి ఫాంటసీ కథలను చదవడానికి ఆసక్తి చూపుతుంటే, అబ్బాయిలు మాత్రం యాక్షన్ థ్రిల్లర్, కామిక్స్ స్టోరీలను ఇష్టపడుతున్నారు. అభిరుచులు ఏవైనా, వారంతా నాన్ అకడమిక్ పుస్తకాలను చదవడం మంచి రోజులు రానున్నాయనడానికి శుభసంకేతం. బుక్‌ఫెయిర్ కేవలం పుస్తకాల క్రయ, విక్రయాలకే పరిమితమైన వ్యవహారం కాదు. కాస్తంత మనసు పెట్టాలే గానీ పుస్తక మహోత్సవ ప్రాంగణంలోని అనుభవాలు జీవితకాల అనుభూతులను మిగుల్చుతాయి.

## యు.పి టు ఎ.పి ...రాజకీయ విన్యాసాల్లో బిజెపి

ప్రధాని భద్రత రాజకీయ వివాదంగా మారితే నష్టం తప్ప లాభం వుండదు. గతంలో ఇద్దరు ప్రధానులను పోగొట్టుకున్నామని ఈ సమయంలో బిజెపి చెప్పడం బాగానే వుంది గాని...పదవిలో వుండి హత్యకు గురైన ఇందిరాగాంధీ సంస్మరణను కూడా మోడీ ప్రభుత్వం దాదాపు రద్దు చేసిందని గమనించాలి. ఆమె కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తప్ప కేంద్రం నుంచి కీలక నేతలెవ్వరూ పాల్గొనడంలేదు. ఆ రోజున పోటీగా సర్దార్ పటేల్ వర్ధంతిని మొదలెట్టారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్యకు గురికావడం నిజమే. పంజాబ్ ముఖ్యమంత్రి బియంత్ సింగ్‌ను సచివాలయం లోనే ఉగ్రవాదులు బలిగొన్నారు. ఇందిర హత్య సమయంలో సిక్కులపై సాగిన ఊచకోత ఇప్పటికీ మర్చిపోలేము. ఇవన్నీ తెలిసీ దీన్ని రాజకీయ వివాదంగా మార్చడం బిజెపికే చెల్లింది. ఎన్నికల ముందుగానీ రాజకీయ నిరసనలు రగిలినప్పుడుగానీ భద్రతా సమస్యలు తెర మీదకు రావడం ఇటీవలి కాలంలో రివాజుగా మారింది. గత ఎన్నికల సమయంలో టెర్రరిస్టు దాడులు, సర్జికల్ స్ట్రయిక్స్, దేశ రక్షణ పతాక శీర్షికల్లోకి ఎక్కడం ఎవరూ మర్చిపోరు. నోట్ల రద్దుపై దేశమంతా హాహాకారాలు వినిపిస్తున్నప్పుడు ప్రధాని మోడీ గోవాలో ఇది గనక విఫలమైతే తనను ఉరితీయండి అంటూ కళ్ల నీళ్లు పెట్టుకోవడం పెద్ద కథనమైంది. ఇక చిన్నా చితక సెంటిమెంటు స్టేట్‌మెంట్లు, మతతత్వం దట్టించిన నాటకీయ వ్యాఖ్యానాలు సరేసరి. దేశం, ప్రజలు, ప్రధాని లాంటి అధినేతలు క్షేమంగా వుండాలని, అందుకు అత్యధిక జాగ్రత్త వహించాలనీ ప్రతివారూ కోరుకుంటారు. అయితే అది కూడా వివాదాస్పదంగా విభిన్న కథనాలకు ఆలవాలంగా మార్చివేయబడటమే ఇక్కడ సమస్య. మోడీ మరోసారి అధికారం లోకి రావడానికి కీలకంగా పరిగణించబడే ఉత్తర ప్రదేశ్‌తో అయిదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు ముందుకొచ్చినవేళ ప్రధాని ప్రాణాలకు భద్రత చర్చనీయాంశం కావడం ఆ కోణంలో ఎంతో ఆందోళన కలిగిస్తుంది. మోడీ పర్యటన మధ్యలో విరమించుకుని ఢిల్లీ తిరిగి వస్తూ తను ప్రాణాలతో బయటపడ్డానని ట్వీట్ చేయడం సామాన్య విషయం కాదు. ఇందుకు గాను పంజాబ్ ముఖ్యమంత్రి చరణ్‌సింగ్ చిన్నుకు కృతజ్ఞతలు అనడంలో వ్యంగ్యం దాగేది కాదు. ఆ క్షణం నుంచే మీడియాలో పంజాబ్ ఘటన ప్రధానాంశమైంది. సుప్రీం కోర్టు కూడా జోక్యం చేసుకుంది. ఇవన్నీ ఎలా పరిణమిస్తాయనేది ఒకటైతే ఘటన ముందు వెనకలు అర్థం చేసుకోవడం మరింత జటిలంగా మారుతున్నది.

భద్రతా వ్యవస్థ, బాధ్యతలు

ప్రధాని భద్రతకు స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూపు (ఎస్.పి.జి) బాధ్యత వహించాలని 1984లో ప్రధాని ఇందిరాగాంధీ హత్య తర్వాత నిర్ణయించారు. ఎంపిక చేసిన సమర్థులైన అధికారులను నిఘా నిపుణులను అందులో నియమిస్తుంటారు. పర్యటనల్లో భద్రత సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ డిజిపితో అది సమన్వయం చేసుకుంటుంది. పూర్తి భద్రతా ప్రమాణాలతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు, ప్రయాణించే మార్గ నిర్దేశంతో పాటు అనూహ్యమైన సమస్యలు తలెత్తితే ప్రత్యామ్నాయ మార్గం ఏమిటన్నది కూడా ముందే నిర్ణయించుకుంటారు. బ్లూ బుక్ అనేది ఇందుకు మార్గదర్శకంగా




వుంటుంది. మోడీ పంజాబ్ పర్యటన సమయంలోనూ ఇలాగే జరిగింది. ఫిరోజ్‌పూర్ సభలో ప్రసంగించడం, అక్కడే వున్న హుస్సేనీ ఆలంలో భగత్‌సింగ్ సమాధి సందర్శించడం ఆయన కార్యక్రమంలో వున్నాయి. ఇదంతా భటిండా నుంచి అరగంట లోపు హెలికాప్టర్ ప్రయాణంగా నిర్ణయించుకున్నారు. ఏదైనా ఆటంకం ఎదురైతే ఫిరోజ్‌పూర్ నుంచి భటిండాకు రోడ్డు మార్గంలో వెళ్లవచ్చని తాత్కాలిక ప్రత్యామ్నాయంగా పెట్టుకున్నారు. ఇంతవరకూ బాగానే వుంది. వాతావరణం హెలికాప్టర్‌కు అనుగుణంగా లేదని ఈ రోడ్డు మార్గంలోనే మోడీ ప్రయాణించడంతో సమస్య ఉత్పన్నమైంది. ఫిరోజ్‌పూర్ వద్ద రైతాంగ నిరసనకారులు చేరడంతో పరిస్థితి మారింది. దాదాపు ఇరవై నిముషాలు ఆయన వాహనంలో వుండి పోయారు. అయితే నిరసనకారులెవరు? గత ఏడాది రిపబ్లిక్ దినోత్సవాన నిరసన కార్యక్రమం తలపెడితే కొన్ని ఘటనలు జరగడానికి కారణమైన భారత కిసాన్ యూనియన్ (క్రాంతికారి) కొద్దిమందితో ఈ తతంగం తలపెట్టింది. అయితే తమకు ప్రధాని రోడ్డు మార్గంలో వస్తున్నట్టు తెలియదనీ, వైమానిక మార్గంలో వెళితే నిరసన చెబుదామని వచ్చామని క్రాంతికారి నాయకులు అంటున్నారు. సంయుక్త మోర్చా ప్రకటన కూడా అదే చెప్పింది. మోడీ రోడ్డు మార్గం ఎంచుకున్నట్టు తమకు సమాచారం లేదనీ ఎస్‌పిజి నిర్ణయమని పంజాబ్ పోలీసుల వాదన. ఎందుకంటే రెండు గంటలకు పైగా వంద కిలోమీటర్ల రోడ్డు మీద ప్రధాని ప్రయాణించడం అసాధారణం. వంతెనపై ఆయన వాహనంలో అంతసేపు వుండటం భద్రత రీత్యా మంచిది కాదు.

కేంద్ర, రాష్ట్రాల విరుద్ధ వాదనలు

నిరసనకారులు, అతి కొద్దిమంది చాలా దూరంలో వున్నారనీ, ఒకరైనా నినాదం ఇచ్చింది లేదని ప్రభుత్వం అంటున్నది. స్వాగతం పలికేందుకు వచ్చిన బిజెపి కార్యకర్తలు జెండాలతో ప్రధాని కాన్వాయ్‌కి చాలా దగ్గరగా వున్న దృశ్యాలు కూడా విడుదలైనాయి. ఇవన్నీ పరస్పర విరుద్ధమైన సంకేతాలు ఇస్తున్నాయి. భద్రతా వైఫల్యంఏ మేరకు ఎక్కడ జరిగింది తప్పక తేల్చవలసిందే. ఈ లోగానే సాక్షాత్తూ మోడీ ప్రాణాలతో బయిటపడ్డానని చెప్పడం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో సహా రాష్ట్ర ప్రభుత్వంపై దాడి ప్రారంభించడం సమస్యను రాజకీయ వివాదంగా మార్చివేసింది. గతంలో యు.పి లోనే బెనారస్ యూనివర్సిటీ వంటి చోట్ల మోడీకి నిరసనలు ఎదురైన ఉదాహరణలున్నాయి. అప్పుడు ఈ విధమైన దాడి చేసింది లేదు. పంజాబ్ ముఖ్యమంత్రి చిన్నును కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ లోతైన విచారణ జరిపించాల్సిందిగా ఆదేశం పంపించారు గాని...మరోవైపున చిన్ను తమ తప్పు లేదని అంతా కేంద్ర బలగమే చూసుకుందని సమర్థించుకున్నారు. ఫిరోజ్‌పూర్ సభలో ప్రజల హాజరు చాలా పలచగా వుందని 70 వేల మంది అనుకుంటే వేయిమంది కూడా లేకపోవడంతో ప్రధాని సభను రద్దు చేసుకుని ఈ విధంగా చిత్రిస్తున్నారని ముఖ్యమంత్రి చిన్ను అధికారికంగానే ప్రకటించారు. ప్రధాని భద్రతకు సంబంధించిన ఈ అంశంపై వాస్తవాలు తేల్చేబదులు కేంద్ర రాష్ట్రాలు విడివిడిగా దర్యాప్తు బృందాలు నియమించాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు ఆ రెంటినీ విచారించకుండా నిలవరించి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ సోమవారంలోగా తనకు అప్పగించాలని ఆదేశించింది. రాజ్యాంగాధినేత అయిన రాష్ట్రపతి కూడా ఈ ఘటనపై ప్రధానితో ఆందోళన వెలిబుచ్చారట. అసలు రాష్ట్రపతి పాలనే పెట్టాలనేవరకూ కొందరు మాట్లాడుతున్నారు. బిజెపి నాయకులు ప్రధాని భద్రత పేరిట ప్రార్థనలు, యాగాలు చేస్తున్నారు. అయిదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ఈ వివాదం పెరడగం విస్మరించరాని విషయం.

లఖింపూర్ ఖేరీ రాక్షసానికి పోటీనా ?

ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, గోవాలలో బిజెపి విజయావకాశాలు లేవని సర్వేలు చెబుతున్నాయి. తాజాగా ఆత్మ సాక్షి గ్రూపు విడుదల చేసిన నాలుగు దఫాల సర్వే కూడా అలాగే వుంది. యు.పిలో ఎస్.పి, పంజాబ్‌లో కాంగ్రెస్ ఆప్‌లు, ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ స్వల్ప ముందంజలో వున్నాయని సర్వేల సారాంశం. ఓట్ల చీలికతో బిజెపి కి మేలు చేస్తుందనుకున్న బిఎస్‌పి బాగా వెనకబడిన సూచనలున్నాయి. మోడీ మళ్లీ ప్రధాని కావడం యు.పి లో యోగి మరోసారి ముఖ్యమంత్రి కావడంపై ఆధారపడి వున్నదని అమిత్ షానే సెలవిచ్చారు. అందుకే మోడీ షాలు ఇద్దరూ యు.పిలో పదేపదే పర్యటనలు చేస్తున్నారు. యోగిని పొగిడిపారేస్తున్నారు. ఆయన కూడా వాగ్దానాలు గుప్పిస్తున్నారు. అయోధ్య ఆలయ నిర్మాణం, కాశీ ఆలయ మహా విస్తరణ, మధురలో కృష్ణ మందిర వివాద పునరుద్ధరణ ఒకటేమిటి మత సమస్యలన్నీ మండిస్తున్నారు. ఆ మేరకు మైనారిటీలలో అభద్రతా పెరుగుతున్నది. ఎన్ని చేసినా రైతాంగ ఆందోళన ప్రభావం, మరీ ముఖ్యంగా లఖింపూర్‌లో నిరసనకారులపై కేంద్ర మంత్రి అజరు మిశ్రా కుమారుడు వాహనం నడిపి ప్రాణాలు తీసిన ఘటన బిజెపిని వెన్నాడుతున్నాయి. ప్రతిపక్షాల రైతుల నిరసన కారణంగా ఎట్టకేలకు అతనిపై అభియోగం కూడానమోదు చేయక తప్పలేదు. యు.పి ఎన్నికలలోనే గాక పంజాబ్ లోనూ దీని ప్రభావం ఎక్కువగా వుంటుంది. ఎందుకంటే రైతాంగ ఆందోళన పంజాబ్‌కే పరిమితమని కేంద్రం చాలాసార్లు ప్రకటించింది. ఈ పూర్వ రంగంలో యు.పిలో లఖింపూర్ ఘటనకు పోటీగానూ పంజాబ్‌లో రైతాంగ నిరసనను మరపించే సాధనంగానూ ప్రధాని భద్రత సమస్యను ప్రధానంగా ముందుకు తేవాలన్నది బిజెపి వ్యూహంగా మారవచ్చు. రైతాంగ ఆందోళన వెనక ఖలిస్తానీలున్నారని మొదట చేసిన ప్రచారం ఇప్పుడు పున:ప్రారంభం కావడం యాదృచ్ఛికం కాదు. వుంటే పట్టుకోవలసింది దర్యాప్తు సంస్థలే !

ప్రధాని భద్రత రాజకీయ వివాదంగా మారితే నష్టం తప్ప లాభం వుండదు. గతంలో ఇద్దరు ప్రధానులను పోగొట్టుకున్నామని ఈ సమయంలో బిజెపి చెప్పడం బాగానే వుంది గాని పదవిలో వుండి హత్యకు గురైన ఇందిరాగాంధీ సంస్మరణను కూడా మోడీ ప్రభుత్వం దాదాపు రద్దు చేసిందని గమనించాలి. ఆమె కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తప్ప కేంద్రం నుంచి కీలక నేతలెవ్వరూ పాల్గొనడంలేదు. ఆ రోజున పోటీగా సర్దార్ పటేల్ వర్ధంతిని మొదలెట్టారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్యకు గురికావడం నిజమే. పంజాబ్ ముఖ్యమంత్రి బియంత్ సింగ్‌ను సచివాలయం లోనే ఉగ్రవాదులు బలిగొన్నారు. ఇందిర హత్య సమయంలో సిక్కులపై సాగిన ఊచకోత ఇప్పటికీ మర్చిపోలేము. ఇవన్నీ తెలిసీ దీన్ని రాజకీయ వివాదంగా మార్చడం బిజెపికే చెల్లింది. కాంగ్రెస్ నాయకులు కూడా తలోవిధంగా మాట్లాడుతున్నారు.

తెలుగు రాష్ట్రాల లోనూ..!

ఎన్నికలు జరిగే రాష్ట్రాలు మాత్రమే గాక ఎ.పి, తెలంగాణ లలోనూ ఉద్రిక్తతలు పెంచడం మత పాచికలతో దాడి బిజెపి దేశవ్యాపిత వ్యూహంలో భాగమే.. దీన్నే కొందరు 'దూకుడు' అని ముద్దు పేరుతో పిలుస్తున్నారు. ప్రత్యేక హోదా, పోలవరం, లోటు భర్తీ రాజధాని వంటి విషయాలలో ఏపికి శూన్యహస్తం చూపిన బిజెపి జగన్ సర్కారు తమతో మంచిగా వుండటానికే పాకులాడుతున్నా ఎదురు దాడి చేయడం ఆలయాలు, టిటిడి వివాదాలు, జిన్నా టవర్ పేరు మార్చాలని చిచ్చు పెట్టడం చూస్తున్నాం. టిడిపి కూడా ఓడిపోయాక బిజెపిని, కేంద్రాన్ని మంచి చేసుకోవాలనే చూస్తున్నది. తెలంగాణలో టిఆర్ఎస్ గతంలో బిజెపికి మద్దతునిచ్చినా ప్రస్తుతం వడ్ల కొనుగోలుతో కేంద్రంపై విమర్శలు మొదలెట్టింది. ఈ మధ్య ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజరు అరెస్టుతో బిజెపి అధ్యక్షుడు నడ్డా, కేంద్ర మంత్రులు మాజీ ముఖ్యమంత్రులు ఒక్కుమ్మడిగా దాడి చేయడమేగాక తీవ్ర దూషణలకు బెదిరింపులకు పాల్పడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో తామే అధికారానికి వస్తామని హడావుడి చేస్తున్నారు. హైదరాబాద్‌పై సర్జికల్ స్ట్రయిక్స్ అంటూ పేరు మార్చి భాగ్యనగర్ చేయాలని పిలుపునిస్తున్నారు. ఆరెస్సెస్ జాతీయ సమావేశాలు హైదరాబాద్ శివార్లలో జరిపితే బిజెపి ప్రముఖులు అనుసంధానం చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాలు రెంటికీ సంబంధించిన సమస్యల పరిష్కారంలోనూ సహాయంలోనూ విపరీతమైన వివక్ష చూపుతున్న కేంద్ర బిజెపి తమ పథకాలను రాష్ట్రాలు దారి తప్పిస్తున్నట్టు గొప్పలు కట్టుకథలు ప్రచారం చేసుకుంటున్నది. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపిని టిఆర్ఎస్ ను ఒకటిగానే చిత్రిస్తూ ముఖ్యమంత్రిపై చర్యలు తీసుకోవాలని కోరుతుంటే ఎ.పి లో టిడిపి ఏకంగా రాష్ట్రపతి పాలనే అడుగుతున్నది. జనసేన బిజెపితో స్నేహం సాగిస్తున్నది. యు.పి నుంచి ఎ.పి వరకూ ప్రతి చోటా బిజెపి సాగిస్తున్న కుటిల రాజకీయాలను స్వప్రయోజన మతతత్వ వ్యూహాలను ఎదుర్కోవలసిన తరుణంలో ఈ వైఖరి ఎంత నష్టదాయకమో చెప్పనవసరం లేదు. ఉత్తరాదిలో బలహీనపడిన మేరకు దక్షిణాదిలో కాస్తయినా పుంజుకోవాలనే ఆశ కూడా దీని వెనక వుంది. తన పేరాశలతో పెను సవాలుగా మారిన బిజెపికి వచ్చే ఎన్నికలు ఎలాటి పాఠం నేర్పుతాయో చూడవలసిందే. ఆ జయాపజయాలు ఏమైనప్పటికీ దేశ భద్రత, సమస్యలు సమైక్యత, మత సామరస్యం, రాష్ట్రాల హక్కులు, లౌకిక ప్రజాస్వామ్యం కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై వుంటుంది.

### మా కోసమే ...

మా కోసమే.. మా కోసమే
కోయిలమ్మ కచేరీలు
మైనాల ముచ్చట్లు
మా కోసమే.. మా కోసమే
చిలుక పలకరింపులు
గోరింకల అల్లర్లు
మా కోసమే.. మా కోసమే
పిచ్చుకమ్మ కువకువలు
నెమలి నాట్యవిందులు
మా కోసమే మా కోసమే
గువ్వల కేరింతలు
పాలపిట్ట పిలుపులు
మా కోసమే... మా కోసమే
కోడి కొక్కోరోకోలు
బాతు క్వాక్ క్వాక్‌లు

### అక్కా - చెల్లీ



చెల్లీ చెల్లీ ఆడుకుందామా
బొమ్మరిల్లు పేర్చుకుందామా
పావులతో వండుకుందామా
ఆనందంగా పాడుకుందామా

అక్కా అక్కా ఆడుకుందాం
బొమ్మలన్నీ తెచ్చుకుందాం
నాన్నతో పైసా తీసుకుందాం
అంగట్లో అన్నీ కొనుక్కుందాం

ఆట పాటల్లో చురుకౌదాం
శారీరకంగా బలమౌదాం
చదువులో ముందుందాం
విజ్ఞానాన్ని పెంచుకుందాం

మంచి పనులన్నీ చేసేద్దాం
చెడ్డ పనులన్నీ వదిలేద్దాం
నిజమైనదాన్ని పలికేద్దాం
మనపై నమ్మకం పెంచేద్దాం

## డివిజన్‌లో నూతనంగా 10 కేసులు నమోదు: ఆర్‌డివో శ్రీనుకుమార్



గుడివాడ : గుడివాడ డివిజన్‌లో 10 కేసులు నమోదు అయినట్లు ఆర్‌డివో జి.శ్రీనుకుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ గుడివాడ డివిజన్‌లో కరోనా 10 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. పామర్రు 05, గుడివాడటౌన్‌లో 03, మండవల్లిలో 01, పెద్దపారుపూడిలో 01 కేసులు నమోదు అయినట్లు తెలిపారు.

## బిజెపి అల్లూరు మండల కార్యవర్గ సమావేశం..



అల్లూరు జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధి : నియోజకవర్గంలోని అల్లూరులో ఆదివారం బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడా మనోహర్ రెడ్డి ఇంటివద్ద మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాసులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పార్టీ సంస్థాగతంగా బలోపేతం దిశగా నూతన జవసత్వాలతో పనిచేయాలని మార్గదర్శనం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయితీలలో బూత్ కమిటీలు మరియు శక్తి కేంద్రాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోవు అల్లూరు నగర పంచాయతీ ఎలక్షన్లకు సన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మండల కార్యవర్గ సమావేశంలో మండల కమిటీ కొన్ని తీర్మానాలను చేయడం జరిగింది. వాటిలో మండలంలో అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ తవ్వకాలను అడ్డుకట్ట వేయాలని. మరియు గ్యాస్ కనెక్షన్లు మరియు నిలిపివేసిన పింఛన్ల విషయంలో జరిగిన అక్రమాలు మరియు నూతన పింఛన్లు మంజూరు దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడా మనోహర్ రెడ్డి మరియుయ.సి మోర్చా జిల్లా అధ్యక్షులు దర్శిగుంట వాసు మండల అధ్యక్షులు కన్యాపూరి శ్రీనివాసులు మరియు కిసాన్ మోర్చా కార్యదర్శి మల్లికార్జున్ సింగ్ బిజెవైఎం ఉపాధ్యక్షులుకిరణ్ ఇతర బీజేపీ సీనియర్ నాయకులు మరియు మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్ మరియు యు సి మోర్చా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీకి సన్మానం



కావలి జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర టిడిపి సెక్రటరీ కంచర్ల రఘు రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుందుర్తి కిరణ్‌ను ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టే వీరికి ఈ పదవీ బాధ్యతలు అందించిన మాజీ సిఎం చంద్రబాబునాయుడుకి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా కంచర్ల రఘు, కుందుర్తి కిరణ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని తెలిపారు. పార్టీ విజయానికి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్ళుతామని తెలిపారు.

# పల్లె బాట పట్టిన జనం



కంచికచర్ల జనవరి 9(ప్రజాపాలనప్రతినిధి)హైదరాబాద్ - విజయవాడ హైవేపై భారీగా వాహనాల రద్దీ సంక్రాంతి పండుగకు సమయం దగ్గర పడుతోంది. స్కూళ్లకు సెలువులు వచ్చాయి. పలు ఉద్యోగ సంస్థలు కూడా పండుగ సెలవులు ప్రకటించాయి. దీంతో జనాలు తమ పిల్లలను తీసుకుని పట్నాలు వదిలి సొంతూళ్ల బాట పట్టారుఈ క్రమంలోనే ఆదివారం హైదరాబాద్ - విజయవాడ నేషనల్ హైవేపై రద్దీ ఏర్పడింది. నేషనల్ హైవే -65పై వాహనాలు బారులు తీరాయి. రాష్ట్రంలో ఉష్ణోగ్రత సాధారణం కనిష్ట స్థాయి లో నమోదు అవుతుండటంతో జాతీయ రహదారిపై దట్టమైన పొగమంచు ఏర్పడింది. దీంతో వాహనదారులు నెమ్మదిగా వెళ్తున్నారు. ఇక టోల్ ప్లాజాల దగ్గర కూడా నగదు రహిత చెల్లింపు ఫాస్టాగ్‌తో రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి.సాధారణ రోజులకంటే ప్రస్తుతం వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి. దీంతో టోల్‌ప్లాజాల దగ్గర టోల్‌ట్యాక్స్ చెల్లింపు కేంద్రాలను అధికారులు పెంచారు. పండుగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రెండు రాష్ట్రాల ఆర్టీసీ సంస్థలు ప్రత్యేక బస్సులను ఏర్పాటు నడుపుతున్నాయి. పండుగకు పల్లెలకు వెళ్లే ప్రజల కోసం తెలంగాణ ఆర్టీసీ 4,360 బస్సులను ఏర్పాటు చేసింది. ఇందులో 590 బస్సులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. ప్రత్యేక బస్సుల్లో తెలంగాణ ఆర్టీసీ ఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయడం లేదు. ఏపీ ఆర్టీసీ మాత్రం అదనపు చార్జీలను వసూలు చేస్తోంది.

# జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వ్యవసాయం సంక్షోభంలోకి..

## పీఆర్‌సీ ఫిట్‌మెంట్ ఐఆర్ కంటే తక్కువ ఉండటం చరిత్రలో ఎప్పుడూ లేదు తెలుగుదేశం పొత్తుల కోసం వెంపర్లాడదు... మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట: (ప్రజాపాలన) పట్టణం లోని తన నివాస గృహంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. విత్తనం నుంచి పంట విక్రయం వరకు రైతుకు అన్యాయం జరుగుతోందని అన్నారు. రైతు సంక్షేమం కోసమే ప్రభుత్వం పనిచేస్తోంది అన్నది మాటల్లో తప్ప వాస్తవంలో ఎక్కడా లేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 32 నెలలు అయిందని.. 32 నెలలో గిట్టుబాటు ధర, సున్నా వడ్డీ, పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ అన్ని రకాలుగా రైతుకు నష్టం జరిగిందన్నారు. సకాలంలో పంట బీమా చేయని కారణంగా 40 లక్షల ఎకరాలలో పంట నష్టపోయినప్పటికీ కొద్దిపాటి పరిహారం మాత్రమే అందించడం జరిగిందన్నారు. పంటల బీమా ప్రభుత్వమే చెల్లిస్తుందని సకాలంలో చెల్లించని కారణంగా ప్రభుత్వానికి భారమై రైతుకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే విషయంలో రైతులను ప్రభుత్వం దగా చేసిందన్నారు. రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ, రూ.4వేల కోట్ల నిధులు విపత్తుల కింద ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని ఇంతవరకు అది అమలు కాలేదన్నారు. మద్ధతు ధరకు ధాన్యం కొనడం లేదని, కొంటే డబ్బులు ఇవ్వడం లేదన్నారు. రూ.1880ల మద్ధతు ధర రైతుకు చెల్లించే పరిస్థితి లేదన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో రైతు పంట కొనుగోలు చేయడం లేదని అనడంతో ఎమ్మెల్యే ఎంపీ ముందే ఏ విధంగా రైతుపై దాడి చేయబోవడమే కాకుండా జైలులో పెట్టారని విమర్శించారు. రైతు ప్రశ్నించినా జైలుకు పంపే పరిస్థితి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో చూస్తున్నామన్నారు. రైతు వ్యవసాయం చేయాలంటే భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. మిరప వేసిన రైతులు ఈ రోజు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి 32 నెలల పాలనలో 2వేలమంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రైతుల ఆత్మహత్యలలో రాష్ట్రం దేశంలో మూడో స్థానంలో ఉందని, కౌలు రైతుల ఆత్మహత్యల విషయంలో 3వ స్థానంలో ఉందన్నారు. ఇప్పటి వరకు కూడా పంట నష్టం లెక్కింపు చేయడం జరగలేదని, ఏ పంటకు ఎంత పరిహారం ఇస్తారనేది కూడా స్పష్టం చేయలేదన్నారు.రైతు తిరిగి వ్యవసాయం చేయాలంటే భరోసా అవసరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి పంట నష్టం లెక్కింపు చేయాలన్నారు. ఇప్పటికే కొంతమంది రైతులు పంటలు పీకి వేశారన్నారు. ఏ పంటకు ఎంత పరిహారం ఇస్తారో తెలిపి ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు.పీఆర్‌సీ ఫిట్‌మెంట్ ఐఆర్ కంటే తక్కువ ఉండటం చరిత్రలో ఎప్పుడూ పెంచుతూ పోయారే తప్ప తగ్గించిన దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రావడంలో ఉద్యోగస్థులు కీలకపాత్ర పోషించారని అలాంటి ఉద్యోగస్థులకు ఈ రోజు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయనో.. కరోనా అని కుంటి సాకులు చెప్పి వారికి రివర్స్ టెండరింగ్ పేరుతో ఏ విధంగా పనులు పెట్టారో అదే విధానం ఉద్యోగస్థులకు అమలు చేశారన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తాం.. రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి ఇంతవరకు చేయలేదన్నారు. వారందరూ ఈ రోజు రోడ్డున పడ్డారన్నారు. 62 సంవత్సరాలకు ప్రభుత్వ ఉద్యగుల రిటైర్‌మెంట్ పెంచడంతో తో నిరుద్యోగులకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. 62 సంవత్సరాలకు రిటైర్‌మెంట్ పెట్టడం వెనుక అసలు ఉద్దేశం వారికి ఇవ్వవలసిన బెనిఫిట్‌లు ఇవ్వలేకపోవడమేనన్నారు. ఒక పక్క ఉద్యోగులను, మరోపక్క నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా మొట్ట మొదట ప్రమాణస్వీకారం చేసి ఆదివారంతో 39 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఎన్టీఆర్ దేశానికే ఆదర్శంగా ప్రవేశపెట్టిన గృహనిర్మాణ పథకం ఓటీఎస్ పేరుతో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రంగుల పేపర్లు ఇచ్చి పేద ప్రజలను మోసం చేస్తోందన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో జరగాల్సిన రిజిస్ట్రేషన్‌లు జరగడంలేదన్నారు. పేదల మెడకు ఉరితాళ్లు వేస్తోందని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారం రోజుల్లో పేదలందరి ఇల్లు వారికి ఉచితంగా రిజిస్ట్రేషన్‌లు చేయించి ఇవ్వడం జరుగుతుందన్నారు. చంద్రబాబు స్పష్టంగా చెప్పారన్నారు. పేదలు ఎవరూ రూ.10వేలు, రూ.15వేలు కట్టవద్దన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం పేదవాడి మెడకు ఉరితాడు అవుతోందన్నారు. ఆస్తిపన్ను, చెత్తపన్ను పెంచారన్నారు. పేదల కడుపు నింపే అన్న క్యాంటిన్‌లు మూసివేశారన్నారు. తమిళనాడులో అమ్మ క్యాంటిన్‌లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రభుత్వం కొనసాగించిందన్నారు. స్టాలిన్‌ను చూసి ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేర్చుకోవాలన్నారు. ఇప్పటికైనా సీఎం మొండితనం వీడి పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటిన్‌లు కొనసాగించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పొత్తుల కోసం వెంపర్లాడదని ప్రత్తిపాటి అన్నారు. ఓ కార్యకర్త అడిగిన ప్రశ్నకు చంద్రబాబునాయుడు సమాధానం చెప్పారన్నారు. అరాచక ప్రభుత్వం ఆటవిక ప్రభుత్వ పాలన అంతమొందించాలంటే కలిసొచ్చే పార్టీలతో పొత్తులు పెట్టుకుంటామన్నారు. వైసీపీ అధికారంలోకి ఏవిధంగా వచ్చారు.. అధికారంలోకి రావడానికి సహకరించిందెవరు.. మీకు నైతికత ఎక్కడ ఉంది అని ప్రశ్నించారు. మీకు ఎవరితో పొత్తు ఉందో.. ఎవరితో అంటకాగుతున్నారో.. రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. ఈ రోజుకు కూడా కేసుల మాఫీ కోసం ఎవరితో అంటకాగుతున్నారో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. తాము ఎప్పుడూ ఇండైరెక్ట్ పొత్తులు పెట్టుకోమన్నారు. ఏదున్నా బహిరంగంగానే ఉంటుందన్నారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, చిలకలూరిపేట మండల టీడీపీ అధ్యక్షులు జవ్వాజి మదన్, నాదెండ్ల మండల టీడీపీ అధ్యక్షులు బండారు వల్లి సత్యనారాయణ యడ్లపాడు మండల అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు, షేక్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణతోనే మాదిగ విద్యార్థుల భవిషత్ ముడిపడివున్నది



చందర్లపాడు రూరల్ జనవరి 9ప్రజాపాలనప్రతినిధి :చందర్లపాడు మండలం,ఉస్తేపల్లిగ్రామంలో మాదిగ విద్యార్థుల గ్రామ కమిటీ సమావేశం జరిగినది ఈ సమావేశంలో ఎమ్ఆర్పీఎస్ జాతీయ నాయకులు దొండపాటి సుధాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ 27 యేండ్ల సుదీర్ఘ ఎస్సి వర్గీకరణ ఉద్యమం చివరి దశకు చేరు కున్నది కనుక ఈ చివరిదశ ఉద్యమంలో మాదిగ విద్యార్థుల పాత్ర పోషించ వలసిన సమయం ఆసన్నమై నదని మాదిగ విద్యార్థుల సత్తా సాటే విధంగా ఫిబ్రవరి 12న హైదరాబాద్ లో మహాజననేత మంద కృష్ణ మాదిగ నాయకత్వములో జరుపతలపెట్టిన మాదిగ విద్యార్థుల గర్జనను జయప్రదం చేయాలని కోరుతూ అన్ని గ్రామాలలో 10 నుండి పిహెచ్ డి వరకు మాదిగ విద్యార్థుల కమిటీల ఎన్నికలు జరుగుచున్నవి కనుక మంచి కమిటీని అందించాలన్నారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షునిగా కోట గాంధీ మాదిగ, ఉపాధ్యక్షునిగా కోటవిజయ్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా కటుకూరి అనీల్ మాదిగ,కార్యదర్శిగా కన్నెగంటి భాను మాదిగ, కోశాధికారిగా కోట తిరుపతి రావు మాదిగ,కార్యవర్గ సభ్యులుగా కోట శిరీష మాదిగ,కోట ప్రశాంతి మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కోట ప్రసాద్ మాదిగ,కటుకూరి కొండ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగునికి సీఐ ఖాజావలి చేతుల మీదుగా వీల్ చైర్ పంపిణీ



కావలి జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధి :హ్యాపీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జలదంకి మండలం తొమ్మిదో మైలో పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగుడైన మెడ సాయి కౌషికు కావలి రూరల్ సిఐ షేక్ ఖాజావలి ముఖ్యఅతిథిగా విచ్చేసి వీల్ చైర్ , నగదును ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు అందిస్తున్న హ్యాపీ సంస్థ అధ్యక్షులు గని భాషను మరియు సంఘ సభ్యులను అభినందించారు. దివ్యాంగులను ప్రతి ఒక్కరిని ఆదుకోవడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. తదుపరి ఖాజావలిని లోక్ సత్తా మాలకొండ రెడ్డి ని ఘనంగా సన్మానించారు . వెంటనే స్పందించిన సీఐ దివ్యాంగులకు నగదు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘని భాష, సంస్థ సలహాదారులు చేవూరు ప్రభయ్య, సంస్థ సభ్యులు మారు బోయిన నాగరాజు, షేక్ కరిముల్లా, జాగర్ల పూడి సాయి శివ, షేక్ కరీంభాష, చెనికల భాస్కర్, షేక్ షఫీ, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పిడుగు రమణయ్య, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, జాగో సంస్థ అధ్యక్షులు షేక్ జమీర్ దివ్యాంగులు తల్లి మెడ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కత్తి కడితే .....కటకటాలే : నరసరావుపేట డిఎస్పి విజయ భాస్కరావు



డివిజన్ పరిధిలోని గ్రామాలలో ఎవరైనా కోడి కి కత్తి కడితే కటకటాలేనని నరసరావుపేట డిఎస్పీ విజయ భాస్కర్ రావు అన్నారు .రూరల్ పోలీస్ స్టేషన్లో విలేకర్ల సమావేశంలో లో డి ఎస్ పి విజయ్ భాస్కర్ రావు మాట్లాడుతూ గుంటూరు జిల్లా నరసరావుపేట రూరల్ పరిధిలో మరియు డివిజన్ పరిధిలో గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని డిఎస్పి సిహెచ్ విజయ్ భాస్కర్ హెచ్చరించారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లోపాత నేరస్తులకు కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో కోడి పందాలు వేసిన కోడి కత్తులు కట్టిన, కోడి బరులు తెరిచిన కఠినంగా శిక్షిస్తామని తెలిపారు పోలీసు వారి నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు పండగను సంతోషంగా భార్యా పిల్లలతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు ఈ సమావేశంలో సిఐలు అశోక్ కుమార్, వెంకట్రావు, భక్తవత్సల రెడ్డి ,ఎస్సై నాగిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు



## తెదేపా కార్యాలయంలో రూరల్ మండల కార్యకర్తల సమావేశం



కావలి జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధి : కావలి రూరల్ మండల పార్టీ సమావేశం ఆదివారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కోసూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన రూరల్ మండల పార్టీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. మొదటిగా పంచాయితీల వారిగా పూర్తి చేయాల్సిన కమిటీలపై చర్చించారు. గెలుపుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించారు. 11న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించేందుకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు.

## పార్స్ సభ్యత్వ నమోదు ప్రారంభం



నందిగామజనవరి9 ప్రజాపాలనప్రతినిధి: పట్టణంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కార్యాలయం లో నియోజకవర్గ కన్వీనర్ యారగొర్ల రామారావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభంగావించారు. ఈ నమోదు కార్యక్రమంలో షేక్. రవూఫ్,ఈ సందర్భంగా పార్స్ నియోజకవర్గ ప్రెసిడెంట్ యరగర్ల రామారావు, మాట్లాడుతూ ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల సంబంధించినటువంటి వారు ఎక్కువ మంది సభ్యులుగా చేరి రాజ్యాధికారాన్ని సాధించాలని వారు ఆకాంక్షించారు.

## తెదేపా కార్యాలయంలో పట్టణ టిడిపి కార్యకర్తల సమావేశం



కావలి జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధి : కావలి పట్టణ తెదేపా కార్యాలయంలో అడహక్ కమిటీ కన్వీనర్ గుత్తికొండ కిషోర్‌బాబు అధ్యక్షతన ఆదివారం పట్టణ తెదేపా సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా సీనియర్‌నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు హాజరయ్యారు. ఈసమావేశంలో తెదేపా పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పట్టణంలోని 40 వార్డులలో వార్డు కమిటీలు పూర్తి చేయాలని, అదే విధంగా ప్రతి వార్డులో బూత్ కన్వీనర్‌ల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాల్సిన విషయాలపై చర్చించారు. నూతనంగా ఏర్పడిన వార్డులలో ఓట్ల గణన ప్రక్రియను వేగవంతం చేసి రాబోయే మున్సిపల్ ఎన్నికలలో పార్టీ గెలుపుకు కృషిచేయాలని తీర్మానించారు. 18న స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.

# దోపిడీ దొంగలను పట్టుకున్న పోలీస్ సిబ్బందికి అభినందనలు

## గుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్ని





గుంటూరు.ప్రజాపాలన :గుంటూరు అర్బన్ మరియు రూరల్ లో జరిగిన దారి దోపిడీ దొంగలను సామూహిక అత్యాచార ఘటనకు పాల్పడిన నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బంది కి అభినందనలు అని గుంటూరు రూరల్ ఎస్పి విశాల్ గున్ని అన్నారు. గుంటూరు అర్బన్ జిల్లా,మేడి కొండూరు పి ఎస్ పరిధిలో జరిగిన పాలడుగు సామూహిక అత్యాచార ఘటన మరియు రూరల్ జిల్లా, యడ్లపాడు పి ఎస్ పరిధిలో జరిగిన దారి దోపిడీ ఘటనలకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేసిన గుంటూరు రూరల్ పోలీసులు.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కేసులను చేధించి,నూతన సంవత్సరాన్ని కొత్త విజయంతో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని- రూరల్ ఎస్పీ విశాల్ గున్ని ఐపీఎస్ అన్నారు.ఆదివారం గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయములోనీ అర్బన్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన లిమీడియా సమావేశము నందు వివరాలను వెల్లడించిన రూరల్ ఎస్పీ విశాల్ గున్ని, గుంటూరు అర్బన్ ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ ఐపీఎస్. ఈ సందర్భంగా ఎస్పీ విశాల్ గున్ని మాట్లాడుతూ సమాజానికి దూరంగా ఉంటూ కేవలం కాలినడకన ప్రయాణం చేస్తూ మోటార్ సైకిల్ లపై ప్రయాణించే జంటలనే తమ లక్ష్యంగా పెట్టుకొని దారికాచి, దోపిడీలు చేసి, అవకాశం ఉంటే ఆడవాళ్ళను సామూహిక మానభంగం చేసే అత్యంత కిరాతక బందిపోటు దొంగల ముఠాను అరెస్ట్ చేయడం జరిగినదని, ది:08-09-2021 వ తేది గుంటూరు అర్బన్ జిల్లా,మేడికొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలడుగు గ్రామం నుండి గుంటూరు%--%సత్తెనపల్లి మెయిన్ రోడ్ కు వెళ్ళే దారిలో ఒక ద్విచక్ర వాహనముపై వస్తున్న భార్యాభర్తలను నలుగురు దుండగులు అడ్డగించి, వారిని కొట్టి వారివద్ద నుండి విలువైన నగలను మరియు డబ్బులు దోచుకొని భార్య పై సామూహిక అత్యాచారాకి పాల్పడటం జరిగినదని అన్నారు.. ది.06-12-2021 వ తేదిన రూరల్ జిల్లా, యడ్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగారావుపాలెం వెళు ్ళ రోడ్ లో రెండు ద్విచక్ర వాహనములును మరియు ది:07-12-2021 వ తేదీ సొలస గ్రామం వైపు వెళ్ళు రోడ్ లో రెండు ద్వి చక్ర వా ్ ా న వ ు ు ల న ు అడ్డగించి,మారణాయుధాలతో బెదిరించి, వారిని కొట్టి గాయపరచి వారిదగ్గరనుడి విలువైన నగలు మరియు డబ్బులును దోచుకోవడం జరిగినదని,ఈ ఘటనలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడానికి రూరల్ జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) వై.రిశాంత్ రెడ్డి ఐపీఎస్ .,రూరల్ జిల్లా క్రైమ్స్ ఎస్పీ(%చీజ) చీఎూ% మూర్తి నేతృత్వంలో డిఎస్పీ,సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బందితో కూడిన 8 బృందాలను ఏర్పాటు చేసి,ఘటన జరిగిన పరిసర ప్రాంతాల్లో ముమ్మర గాలింపు చేపట్టడం జరిగినది. ఈ గాలింపు చర్యల్లో భాగంగా కొండవీడు కొండల్లో గాలింపు చేయగా అక్కడ కొండపై ఐదుగురు వ్యక్తులు ఉండటం గమనించి,వారిపై అనుమానంతో అదుపులోకి తీసుకుని విచారించగా, కర్నూలు జిల్లా, నంద్యాలకు చెందిన కొంతమంది కూలీలు ఒక ముఠాగా ఏర్పడి పగటిపూట వ్యవసాయ పొలాలకు కాపలా కాస్తూ మరియు కూలి పనులు చేస్తూ మలుపులు ఎక్కువగా ఉన్నచోట,మారుమూల ప్రాంతాల్లో,రహదారులకు దూరంగా నివాసాలు ఏర్పరచుకొని, రాత్రి వేళల్లో దోపిడీలు, సామూహిక అత్యాచారాలు చేస్తూ జనావాసాలకు దూరంగా ఉంటూ నేరాలు చేస్తున్నట్లుగా, ఈ వ్యక్తులే సామూహిక అత్యాచారానికి,దారి దోపిడీలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని, వీరి వద్ద నుండి 1,73,630/- విలువైన బంగారు ఆభరణలను మరియు పిడి కొడవళ్ళు,సుత్తి,కర్రలు మరికొన్ని మరణయుధాలను స్వాధీనం చేసుకోవడం జరిగినద ని తెలిపారు.ఈ ఘటనల్లో ఏడుగురు నిందితులు ఉండగా 5 గురిని అరెస్ట్ చేశామని,ఇద్దరు పరారీలో ఉన్నారని,వీరిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందం గాలిస్తుందని తెలిపారు. ఈ నిందితులను పట్టుకోవడములో కృషి చేసిన నరసరావుపేట డిఎస్పీ విజయ భాస్కర రావు ని,చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బారావు, చిలకలూరిపేట టౌన్ సీఐ రాజేశ్వరరావు, నరసరావుపేట రూరల్ సీఐ భక్త వత్సల రెడ్డి,నరసరావుపేట 1 టౌన్ సీఐల అశోక్ కుమార్,యడ్లపాడు ఎస్సై రాంబాబు,చిలకలూరిపేట రూరల్ ఎస్సై రాజేష్, రూరల్ జిల్లా సీసీఎస్ సీఐ విజయకృష్ణ, నరసింహరెడ్డి మరియు సిబ్బందికి నా అభినందనలు.వారికి మార్గదర్శకం చేసిన రూరల్ జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) కి మరియు రూరల్ జిల్లా క్రైమ్స్ ఎస్పీ(%చీజ%) కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మాకు సహకరించిన అర్బన్ జిల్లా ఎస్పీ కి మరియు పోలీస్ వారికి,మీడియా మిత్రులకు నా కృత్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో రూరల్ జిల్లా పోలీస్ వారు మరిన్ని విజయాలు సాధిస్తామనే విశ్వం వ్యక్తం చేస్తున్నట్లు ఎస్పీ విశాల్ గున్ని తెలిపారు.

## గ్రంథాలయాల ఆకస్మిక సందర్శన



పిట్టలవానిపాలెం - ప్రజాపాలన : మండలంలోని పిట్టలవానిపాలెం, మంతెనవారి పాలెం, ఖాజీపాలెం శాఖా గ్రంథాలయాలను ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ షేక్ పీర్ అహ్మద్ ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం అయన మాట్లాడుతూ గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు అన్ని రకాల పుస్తకాలు, దినపత్రికలను రోజు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి మోర్ల శ్రీనివాసరావు, జగన్మోహన్రావు, టీవీ రవణమ్మ పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే సౌమ్య



నందిగామ జనవరి9 ప్రజాపాలన ప్రతినిధి: కాకతీయ అపోలో విద్యా సంస్థల వారు రానున్న సంక్రాంతి వేడుకల సందర్భంగా అయ్యప్ప నగర్ నందు మహిళా మణులకు కాకతీయ ఎక్సలెన్స్ క్యాంపస్ నందు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్ర మమునకు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య హాజరైనారుఈపోటీలలో గెలుపొం దిన విజేతలకు బహుమతులు అందజేసి సంక్రాంతి అంటేనే తెలుగు జాతి వారికి పెద్ద పండుగ అని హ రిదాసులు, రంగవల్లులు,డూ.డు బసవన్నలు, చెరుకు గడలు, పిండి వంటలని ఈ సందర్భంగా గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరూ భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ లను తమ తమ కుటుంబ సభ్యులతో హాయిగా ఆ నందంగా జరుపుకోవాలని యావత్ ప్రజానీకానికి ఈ పండుగ ఆయురారోగ్యాలను కలుగజేయాలని కోరు కున్నారు. బహుమతులు పొందిన విజేతలను ప్రత్యే కంగా సౌమ్య అభినందించడం జరిగినది.

## హెల్త్ క్యాంపు ను ప్రారంభించిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



విజయవాడ జనవరి9 ప్రజాపాలన ప్రతినిధి: నగరం లో జమక్ రెసిడెన్సియల్ లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ,తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చా ర్జ దేవినేని అవినాష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవన



విధానంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పె ట్టడం అవసరమని తెలిపారు ,అదేవిధంగా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయడం అభినందనీయమని ,రెసిడెన్షియల్ వాసులందరూ ఇటువంటి హెల్త్ క్యాం పులను వినియోగించుకోవాలని సూచించారు.అనం తరం ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ని వైసిపి నేత దేవినేని అవినాష్ మరియు రెసిడె న్షియల్ వాసులు ఘనంగా సత్కరించారు.

## ఆంధ్ర సరస్వతి పరిషత్ ఆధ్వర్యంలో ఏపీ స్పీకర్ దంపతులకు ఘన సన్మానం..




పశ్చిమ గోదావరి,ప్రజాపాలన ప్రతినిధి : పెద్ద అమిరం వెస్ట్ బెర్రి హై స్కూల్ విద్యా ప్రాంగణం వద్ద ఆంధ్ర సరస్వతి పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ తెలుగు సంబరాలు - 2022 లో భాగంగా ఉండి నియోజక వర్గం ఇంచార్జ్ గోకరాజు రామరాజు మరియు సర్రాజు ఆహ్వానం మేరకు స్పీకర్ దంపతులు హాజరయ్యారు.. సభను అలంకరించిన తమ్మినేని దంపతులకు పుష్ప గుచ్చం తో ఆహ్వానించి శాలువాతో తమ్మినేని యువసేన, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం పశ్చిమ గోదావరి జిల్లా ప్రచార కార్యదర్శి అరివెల్లి బలరాముడు(పాంధువ్వ), కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మూల సురేష్ బాబు, కూన సత్యనారాయణ స్పీకర్ దంపతులకు ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో పెద్దలు ఏపీ తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మి పార్వతి, హై కోర్ట్ జడ్జి పాల్గొన్నారు. సర్రాజు, స్పీకర్, ఉండి శాసన సభ్యులు రాంబాబు,గజల్ శ్రీనివాస్ కళాకారులను సత్కరించారు. అంతర్జాతీయ తెలుగు సంబరాలు లో స్పీకర్ తో పాటు కలసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని బలరాముడు అన్నారు. మన మాతృ భాష తెలుగని, తెలుగును కాపాడుకోవడం మన కనీస ధర్మమని, ఇతర రాష్ట్రాలు సైతం తెలుగు ను గౌరవిస్తుందని బలరాముడు అన్నారు. తెలుగు లో కమ్మని మాట అమ్మ అని , తెలుగు ను గౌరవిస్తే అమ్మను గౌరవించి నట్టేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంకి వచ్చిన స్పీకర్ దంపతులకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పైడి రంగారావు,కూటి కుప్పాల హరీష్, ఆకివీడు నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయాల ద్వారా అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు .. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. తానేటి వనిత



చాగల్లు,ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో గ్రామ వార్డు సచివాలయాల ద్వారా అభివృద్ధి సంక్షేమమ ఫలాలు ప్రతీ ఒక్కరికి అందించే నూతన వరవడికి శ్రీకారం చుట్టా మని రాష్ట్ర స్త్రీ శిశు సం క్షేమ శాఖ మంత్రి డా. తానేటి వనిత.అన్నారు. చాగల్లు మండలంలో ఆదివారం మంత్రి తానేటి వనిత కోటి రూపాయలు విలువ చేసే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకి, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పేద ప్రజలను ఆదుకోవడం జరుగుతోందన్నారు. ప్రజ ల్లకు మెరుగైన సేవలు అందించేందుకు నెలటూరు గ్రామం లో 40 లక్షల రూపాయలతో గ్రామ సచివాలయం భవనాన్ని ఏర్పాటు చేసి ఈ రోజు ప్రారంభించామన్నారు. పర్యటన సందర్భంగా కలవలపల్లి గ్రామంలో 40 లక్షల రూపాయ లతో గ్రామ సచివాలయం భవ నాన్ని, 20 లక్షల రూపాయల తో రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. రాష్ట్రంలో రైతులకు అన్ని రకాల పంటలు గురించి రైతులకు కలిగే ఎటువంటి సందేహం ఉన్నా సలహాలను ఇచ్చేందుకు, రైతులు తెలుసు కోవడానికి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి,సంక్షేమ ఫలాలను గ్రామంలోని ప్రతి కుటుంబానికి చేరువ చేసే విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. రైతులకు ఎరువులు పురుగు మందులు, విత్త నాలు అందుబాటు లో ఉంచి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వారికి చేరువ చేసే విధంగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. భూసార పరీక్ష లు నిర్వహించి భూసారానికి అనుగుణంగా పంటలు వేయ డం ద్వారా వ్యవసాయాన్ని రైతులకు లాభసా టి చేసేలా ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు. గ్రామాల్లో అన్ని రోగాలకు చికిత్స అందించి మెరుగైన వైద్యాన్ని అందించే విధంగా విలేజ్ క్లినిక్లను నిర్మిస్తున్నామన్నారు. వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసామని గ్రామాల్లో అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలను నేరుగా అందించేందుకు ప్రత్యేక సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశామని మంత్రి అన్నారు.

మంత్రి తానేటి వనిత కు గ్రామ సచివాలయ సిబ్బంది వినతి పత్రం అందచేత :

చాగల్లు మండలంలో నేలటూరు గ్రామ సచివాలయం లో మంత్రి వనితకు గ్రామ సచివాలయం ఉద్యోగులకు వీలైనంత త్వరగా ప్రొబేషన్ డిక్లేర్ చేయగలరని వినతిపత్రం సమర్పించారుఈ కార్యక్రమంలో ఏ. యం. సి. ఛైర్మెన్, వల్లభశెట్టి గంగా ధర శ్రీనివాసరావు, చాగల్లు జెడ్పిటిసి గారపాటి విజయదుర్గ, ఎంపిపి మాట్టా వీరాస్వామి, ఎంపీడీఓ బి. రాంప్రసాద్, తాహసీల్దార్ ఎమ్. శ్రీనివాస రావు, కె. అశోక్ బాబా, ఆత్మ ఛైర్మెన్, గంద్రోతు సురేంద్ర రెడ్డి, యం. పి. టి. సి. తాళ్ళూరి రమ్య, సర్పంచ్ లు, ఆకుల లక్ష్మి, వై.ఉమా రజని, ప్రత్తిపాటి రామచంద్ర రావు, కె. సూర్య నా రాయణ, స్థానిక ప్రజాప్రతి నిధు లు, అధికారులు, పాల్గొన్నారు.

## దాన కర్ణుడు జనదేవుడు డాక్టర్ జాన్ డేవిడ్: యం.రాధాకృష్ణ



చిలకలూరిపేట:(ప్రజాపాలన) నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ దాతలు, గ్రహీతలు ఉన్న ధర్మభూమి లో కొందరు అన్నదానం భూదానం స్వర్ణ దానం రక్తదానం నేత్రదానం చేస్తే ఇంటి పేరు దానం చేసిన కలియుగ కర్ణుడు డాక్టర్ జాన్ డేవిడ్ అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి యం రాధాకృష్ణ అన్నారు.ఆదివారం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ జాన్ డేవిడ్ 17వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ యువ జన కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దు మాల ప్రసన్నాంజనేయులు అధ్యక్షత వహించారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి మన ఊరికి దైవజనునిగా వచ్చి అత్యుత్తమ సేవకునిగా మారి జనదేవుడైన మహనీయులు జాన్ డేవిడ్ అని అన్నారు. ఆర్తి గా అడిగిన వారికి లేదు కాదనకుండా ఎనలేని సేవలు అందించిన మహామనిషి యని వారి వారసులు సైతం వారి అడుగుజాడల్లో నడుస్తూ నిజమైన నివాళి అర్పిస్తున్నారని అన్నారు. నోరున్న మనుషులతో పాటు నోరులేని మూగ జీవుల మంచి కోసం పాటుపడిన దాతృత్వ మూర్తి జాన్ డేవిడ్ ఆశయాల బాటలో నడిచి వారికి నిజమైన ఘనమైన నివాళి అర్పించేందుకు చిత్తశుద్ధితో కృషి చేద్దామని అన్నారు.అదేవిధంగా పట్టణ కాంగ్రెస్ యస్సీ సెల్ అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు కోంద్రు షడ్రక్ బాబు, నియోజకవర్గ మైనారిటీ సెల్ చైర్మన్ షేక్ నస్రుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు షేక్ బాషా, సేవాదళ్ అధ్యక్షుడు షేక్ సునీల్ బాబు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువ జన కాంగ్రెస్ నాయకులు షేక్ ఉమర్ అలీ, దేగల చైతన్య కుమార్, రాజుపాలెం కిరణ్ కుమార్, షేక్ సలాం ,ప్రత్తిపాటి శశి కుమార్, జె శ్రీనివాసరావు, జి సాయి పూజిత్, కోవూరు రాజా, షేక్ సుబాని, షేక్ కరిముల్లా, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

## తొలిరోజు నడివీధి పోలేరమ్మ ఆలయంలో ఎమ్మెల్యే రామిరెడ్డి దంపతులు పూజలు



కావలి జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధి :కావలి పట్టణ ములోని పాతవూరు నడివీధి పోలేరమ్మ జాతర ఉత్సవాలు మొదటి రోజు ఆదివారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిధిగా కావలి ఎమ్మె ల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి సతీమణి ఆదిలక్ష్మి పాల్గొన్నారు.తదుపరి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పోలేరమ్మ తల్లి దర్శనార్థం నిమిత్తం వేద మంత్రాలతో పూజారులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి సతీమణి ఆదిలక్ష్మి నీ ఆశీర్వదించారు. అనంతరం జాతర పనులు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో వైయస్ ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి , మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కనమర్లపూడి నారాయణ , జెనిగిర్ల మహేంద్ర యాదవ్ , కావలి పట్టణ రైస్ మిల్ అధ్యక్షులు ఈతముక్కల మురళి రెడ్డి ,ఈతముక్కల చంద్ర శేఖర్ రెడ్డి , ఏఎంసి డైరెక్టర్ కాటా శ్రీనివాసులు , వైయస్ ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వై.వి.రావు ఎస్టేట్ లో వీధి దీపాలకు విద్యుత్ సరఫరా ప్రారంభించిన శాసనసభ్యులు




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: నగర అభివృద్ధిపై తెలుగుదేశం నాయకులకు మాట్లాడే నైతిక హక్కు లేదని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58వ డివిజన్ వై.వి.రావు ఎస్టేట్ లో రూ. 3 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన వీధి దీపాలను నగర డిప్యూటీ మేయర్ అవుతు శైలజా రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు గారు మాట్లాడుతూ.. గత చంద్రబాబు ఐదేళ్ల పాలన శంకుస్థాపనలకే పరిమితమైందని విమర్శించారు. చివరకు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మంజూరై పనులు పూర్తి చేసుకున్న ఇన్నర్ రింగ్ రోడ్డును కూడా తాము చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మరలా రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక నగరాన్ని అన్ని హంగులతో అభివృద్ధి పరచి, ప్రజలకు పూర్తి స్థాయిలో వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో నగరంలోని శివారు కాలనీల వరకు అన్ని మౌలిక సదుపాయాలతో సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. గత తెలుగుదేశం హయాంలో శివారు కాలనీలు అభివృద్ధికి నోచుకోలేదని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నగరాన్ని మరింత విస్తరించాలనే దృఢ సంకల్పంతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సన్ సిటీ కాలనీ, తోటవారి వీధి, వై.వి.రావు ఎస్టేట్ వంటి నూతనంగా రూపుదిద్దుకుంటున్న కాలనీలలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. గడిచిన రెండున్నరేళ్ళలో 58వ డివిజన్లో రూ. 15.04 కోట్ల విలువైన పనులు మంజూరైనట్లు తెలిపారు. వీటితో పాటు నానాటికి పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంతంలో ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం రూ. 3 కోట్లతో ఓవర్ హెడ్ ట్యాంకును కూడా నిర్మించేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డీఈలు గురునాథం, ఫణి, నాయకులు అవుతు శ్రీనివాస్ రెడ్డి, బంకా భాస్కర్, రాజు, కాలనీ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, సెక్రటరీ విజయ సారథి, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపోటములు కాదు ప్రజాసేవే ముఖ్యం: మాజీ కార్పొరేటర్ శేషు కుమారి



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :రాజకీయాలలో గెలుపు ఓటములు ముఖ్యం కాదని ప్రజాసేవకు అంకితమైన వారే నిజమైన నాయకులని అన్నారు అమీర్ పేట్ మాజీ కార్పొరేటర్ శేషు కుమారి.ఎస్ ఆర్ నగర్ లోని స్ట్రీట్ నం.8 లో ఎప్పట్నుంచో చెత్త సమస్య నెలకొని స్థానికంగా ఎవరు పట్టించుకోకపోవడంతో స్థానికులు మాజీ కార్పొరేటర్ శేషు కుమారి దృష్టికి తీసుకురావడంతో ఆమె మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కార్యాలయానికి సమాచారం అందించి సమస్య మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన మంత్రి తలసాని సమస్యను పరిష్కరించారు.ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసులు చొరవ చూపి సమస్య పరిష్కారం అయ్యేంత వరకు కృషి చేసిన మాజీ కార్పొరేటర్ శేషు కుమారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శేషు కుమారి మాట్లాడుతూ ఓడినా గెలిచినా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని,రాజకీయాలు ఎన్నికలు అప్పుడే గానీ మిగతా రోజుల్లో ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలని వాసులు గౌతం,రాజేష్,స్టీవెన్,రామకృష్ణ మరియు తెరాస నేతలు బలరాం,రాజు ముదిరాజ్,శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు చేసిన ఎమ్మెల్యే. డా. సంజయ్



జగిత్యాల, జనవరి, 09 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ పావని కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 19 మంది నిరుపేదలకు ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చేసినారు. అనంతరం వారికి ఉచిత కళ్ళ అద్దాలు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. విజయ్, కౌన్సిలర్లు చుక్క నవీన్, శివ కేసరి బాబు, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, కొలగాని సత్యం , ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన రైతుబందు సంబరాలు...



బీరుపూర్, జనవరి 09 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ మంగేల గ్రామంలో రైతుబందు సంబరాలు అంబరాన్నంటాయి. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన రైతుబందు పథకం ఎకరానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందడంతో జనవరి 10 వరకు 50 వేల కోట్ల రూపాయలకు చేరడంతో గ్రామంలో స్థానిక సర్పంచ్ సుంచు శారదనరేందర్ ఆధ్వర్యంలో రైతులు ఉపయోగించే నాగళ్ళు దుక్కిదున్నే ఎడ్లు తదితర చిత్రాలతో రైతులు గ్రామస్తులు కూడలి ప్రాంతాలలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు.

### సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గ్రామస్తులు



బీరుపూర్, జనవరి 09 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ రేకులపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రైతుల కష్టాలను చూసి ప్రతి 6 నెలలకు ఒకసారి ఖరీఫ్ మరియు రభి కాలాలలో పెట్టుబడుల సాయం కింద రైతుబందు మరియు రైతుభీమా పథకాలను ప్రవేశపెట్టి రైతులకు పెద్దన్నగా ఉండడంతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి రైతులు గ్రామస్తులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలగందుల లక్ష్మిఅశోక్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామ శాఖా అధ్యక్షులు మరియు గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గ్రామ టిఆర్ఎస్ నాయకులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ గ్రామాన ఘనంగా రైతు బంధు సంబరాలు



కోరుట్ల, జనవరి 09 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలంలోనీ ధర్మారం గ్రామంలో ఘనంగా రైతుబంధు సంబరాలు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు ఆదేశాల మేరకు జిల్లా రైతుబంధు అధ్యక్షులు సిటీ వెంకట్రావు అధ్యక్షతన స్థానిక సర్పంచ్ ఇప్ప మంగ రాజేందర్ రైతు బంధు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ వెంకట్రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల కోసం నిరంతరం కృషి చేస్తున్నారు దీని ఫలితమే రైతు బంధు పథకం మరియు రైతు బీమా రైతులకు పనిముట్లు ఇంకా రైతుల కోసం మరెన్నో తీసుకొస్తారు రైతులను బిజెపి నాయకులు అబద్ధపు ప్రచారం తో ఆందోళనకు గురి చేస్తున్నారు వీరి ద్వంద వైఖరిని ఎండగట్టాలని ప్రతి గ్రామంలో ఉన్న రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇప్ప మంగ రాజేందర్, ఎంపీటీసీ సుభాష్ రెడ్డి,ఐలాపూర్ సర్పంచ్ పిడుగు రాధా సందయ్య , మార్కెట్ కమిటీ వాయిస్ చైర్మన్ కాశి రెడ్డి మోహన్ రెడ్డి , ఐలాపూర్ ఎంపిటిసి బోడ గంగాధర్,గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొడ్డ లింగారెడ్డి, గ్రామ శాఖ తెరాస అధ్యక్షులు దొడ్డ ముత్తిరెడ్డి ,యూత్ నాయకులు కుంటాల వికాస్, ఏఈవో మమత,గ్రామ యూత్ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇంటివద్దే టీకాలు





హైదరాబాద్ 9 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉన్నత శ్రేణి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పాలకుర్తి లో కొవిడ్ నియంత్రణ దిశగా ప్రత్యేక కార్యచరణ రూపొందించి అమలు చేయడం జరుగుతుందని వైద్య అధికారి డాక్టర్ ప్రియాంక తాల్క తెలిపారు. పాలకుర్తి ఉన్నత శ్రేణి వైద్య ఆరోగ్య కేంద్రం పరిధి లో ఇప్పటి వరకు కొవిడ్ వ్యాక్సినేషన్ మొదటి డోసు 100 శాతం, రెండవ డోసు 80 శాతం మరియు 15-18 సంవత్సరాల మధ్య పిల్లలకు 50 శాతం పూర్తి అయిందని, మిగతాది పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్య అధికారి తెలిపారు. జిల్లాలోని ఆశ, అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారుల సమన్వయంతో టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. కొవిడ్ కేసులను గుర్తించేందుకు పాలకుర్తి మరియు ఇతర ప్రాంతాల్లో బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ బృందంలో ఆశ, ఆరోగ్యకార్యర్త, పోలీసు, రెవెన్యూ సిబ్బంది ఉంటారని, కేసులను గుర్తించి రాపిడ్ ఆంటిజన్ టెస్ట్ (ఆర్.ఎ.టి.) కిట్ల ద్వారా పరీక్షలు, స్క్రీనింగ్ నిర్వహించి పాజిటివ్ వచ్చిన వారిని ఇంటిలో విడిగా ఉంచడం (హోరీమ్ ఐసోలేషన్) అవగాహన కల్పించడం జరుగుతుందని వైద్య అధికారి తెలిపారు.రియల్ రివర్స్ ట్రాన్స్ స్క్రిప్టేజ్ పాలిమరేజ్ చైన్ రియాక్షన్ (ఆర్.టి.పి. సి.ఆర్.) పరీక్షలు ప్రతిరోజు ఆరోగ్య కేంద్రంలో చేయడం జరుగుతుందని వైద్య అధికారి తెలిపారు.ఆరోగ్య కార్యకర్త, ఫార్మా సిస్టర్ల తో ఏర్పాటు చేసిన ఆర్.బి.ఎస్.కె. బృందం కరోనా పరీక్షలపై పని చేస్తుందని తెలిపారు. మాస్క్ ధరించడం, భౌతిక దూరం పాటించడం, చేతులను ఎప్పటికప్పుడు శుభ్ర పరచు కోవడం లాంటి కొవిడ్ నిబంధనలు పాటిస్తూ ప్రజలందరు సహకరించాలని ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ ప్రియాంక తాల్క కోరారు.

## మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన డా.నాగుబండి.ఇంటూరి



పాలేరు జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధి :పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, జన్మదినం సందర్భంగా కూసుమంచి యం యల్ ఏ క్యాంపు ఆఫీసులో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో , పైనంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు పైనంపల్లి పి ఎ సి ఎస్ చైర్మన్. ఖమ్మం డి సి యం యస్ డైరెక్టర్.డా.నాగుబండి శ్రీనివాసరావు, ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, పలువురు నాయకులు రక్తదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల పెన్నిధి పాలేరు నియోజకవర్గ ప్రజల పాలిట దేవుడు లాంటి ఉపేందర్ రెడ్డి గారు మన నియోజకవర్గంలో గెలవటం పాలేరు నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావించాలి అని వారు అన్నారు, అన్న అనగానే నేను ఉన్న అంటూ రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయనటువంటి సాహసం తన స్వంత ఖర్చులతో పలు అభివృద్ధి పనులు చేయిస్తున్న మహాత్ముడు మన కందాల ఉపేందర్ రెడ్డి,అని పలువురు నాయకులు అభినందించారు. అన్నం బ్రహ్మయ్య, మాట్లాడుతూ మన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి గారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరూ కందాల ఉపేందర్ రెడ్డి, జన్మదిన వేడుకలు కోలాహలంగా జరుపుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు, జిల్లా పార్టీ మహిళా నాయకురాలు బేబి స్వర్ణకుమారి,ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, రూరల్ మండల ఎంపీపీ బెల్లం ఉమా, నేలకొండపల్లిఎం పి పి వజ్జా రమ్య,సి డి సి చైర్మన్ నెల్లూరి లీలా ప్రసాద్, నేలకొండపల్లి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శాఖమూరి సతీష్, వజ్జా శ్రీనివాస రావు.

## "బెజ్జూర్ రిపోర్టర్ పై పెట్టిన కేసు ఎత్తివేయాలి"




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 09 (ప్రజాపాలన) : జిల్లాలోని కాగజ్ నగర్ పరిధిలోగల బెజ్జూర్ మండలం సాక్షి విలేకరి మహేష్ పై అటవీశాఖ అధికారులు ఇటీవల పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం కే బీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ సురేందర్ రావు లు డిమాండ్ చేశారు. ఆదివారం కాగజ్ నగర్ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు సంయుక్తంగా కలిసి డీఎస్పీ కరుణాకర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బెజ్జూర్ మండలం లో జరుగుతున్న అక్రమ కలప రవాణా విషయంలో మహేష్ అనేక సార్లు సాక్షి దినపత్రికలో వార్తలు రాశారు. దీంతో అటవీ శాఖ అధికారి మా పైననే వార్తలు రాస్తావా నీ పైన కేసులు బనా యిస్తా అంటూ విలేకరి మహేష్ ను ఫోన్ లో బెదిరించారు. ప్రస్తుతం అటవీ శాఖ కార్యాలయంలో జరిగిన సంఘటనపై వార్త కవరింగ్ కోసం వెళ్ళిన సాక్షి విలేకరి మహేష్ పై కక్షతో అటవీశాఖ అధికారులు అక్రమ కేసు బనాయించారని దీన్ని తీవ్రంగా ఖండించారు. వార్తలు రాస్తే కక్షతో కుట్రలు పన్ని జర్నలిస్టులపై అక్రమ కేసు పెట్టడం పత్రికాస్వేచ్ఛను హరించడమే అన్నారు. పోలీస్ ఉన్నతాధికారులు ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి వెంటనే పై పెట్టిన అక్రమ కేసును ఎత్తి వేయాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాక్షి దినపత్రిక ఆర్సి ఇంచార్జ్ ఇసాక్, పాత్రికేయులు శ్రీశైలం, గంధం శ్రీనివాస్,షఫీ ఉల్లా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చిలుకూరు గ్రామంలో కబడ్డీ పోటీలు




మధిర జనవరి 9 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మండలం చిలుకూరు గ్రామం లో లోపల్లె పల్లెకు క్రీడా మైదానాల స్థలాలు కేటాయించాలి. జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్. ఈ సందర్భంగా లిమద్దాల ప్రభాకర్ ప్రభాకర్లి మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు క్రీడల పట్ల శ్రద్ధ లేకపోవటం మరియు క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లేకపోవడం క్రీడ మైదానాలు లేక పోవడం యువతకి క్రీడల పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ ఆర్థిక లేమి సదుపాయాలు లేకపోవడం వలన ఎందరో యువతీయువకులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించ లేకపోతున్నారన్నారు . ప్రతి గ్రామపంచాయతిలో స్మశాన వాటిక,పల్లె ప్రకృతి వనం రైతు వేదికలు మాదిరిగానే ప్రతి గ్రామంలో క్రీడా స్థలాలు కేటాయించి అన్ని సదుపాయాలతో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం గెలుపొంది టీమ్స్ లిపర్స ఏసోబు గారి జ్ఞాపకంగా వారి కుమారులు బెంజిమెన్ అయోధ్యలు మరియు కుక్కమళ్ళ రాజారావుగారు జ్ఞాపకంగా వారి కుమారుడు లెక్చలర్ విద్యాసాగర్ మరియు యువతను ప్రోత్సహిస్తూ బాదినేని నాగరాజు క్రీడాకారుని ప్రోత్సహిస్తూ బహుమతులను సర్పంచ్ వంశీకృష్ణ మద్దాల ప్రభాకర్ రైతు సంఘం నాయకులు మందా సైదులు ఓట్ల శంకర్రావు డాక్టర్ కిషోర్లి చేతుల మీదగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు గణేషు సాయి, సాగర్, గోపి మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి":ఎంపీపీ అరిగెల మల్లికార్జున్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 09 (ప్రజాపాలన) : టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని ఆసిఫాబాద్ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని వావుధం, బాబాపూర్, గ్రామాలలోని రైతు వేదికలో రైతుబంధు సంబరాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని పథకాలు రైతుల కోసం రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు. రైతు బంధు, రైతు బీమా, ఇలాంటి పథకాలు దేశంలోనే ఆదర్శప్రాయం అన్నారు.భవిష్యత్తులో ప్రభుత్వం ప్రజల కోసం మరిన్ని పతకాలు తీసుకు వస్తుందని తెలిపారు. సంబరాలలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు స్థానికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, పార్టీ అధ్యక్షులు గంధం శ్రీనివాస్,గోపాల్ నాయక్,సర్పంచులు లక్ష్మీ, బానోత్ పార్వతి, సావిత్రి, మల్లేష్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తల్లాడకు నిరంజన్ రెడ్డి రాక..

### టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి..



తల్లాడ, జనవరి 9 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ లో నూతనంగా నిర్మించిన సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు సోమవారం రాష్ట్ర మంత్రులు నిరంజన్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ తల్లాడకు రానున్నారని తల్లాడ సొసైటీ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పిలుపు మేరకు మంత్రులు మండలంలో పర్యటిస్తారని వెల్లడించారు. వారితో పాటు ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వర రావు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల్ హాజరవుతారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు కోవిడ్ నిబంధనలు అనుసరించి హాజరుకావాలని కోరారు.

## ఘనంగా ఎమ్మెల్యే కందాళ జన్మదిన వేడుకలు



పాలేరు జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధి :ఈరోజు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పాలేరు శాసనసభ్యులు శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి,62 వ పుట్టినరోజు సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిదులు ఏర్పాటు చేసిన కేక్ వారి కుమార్తెలు దీపిక-దీప్తి,అల్లుడు డాక్టర్ సురేందర్ రెడ్డి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పాలేరు నియోజకవర్గంలోని టీఆర్ఎస్ పార్టీ నాయకులు, మూడు మండలాల జడ్పీటీసీలు, నాలుగు మండలాల ఎంపీపీలు. పార్టీ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు ఎంపీటీసీలు. అన్ని వర్గాల ప్రజా ప్రతినిధులు పాల్గొని ఎమ్మెల్యే గారు కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని వారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

### రైతు బందుతో రైతులకు మేలు: ఎమ్మెల్యే రేఖానాయక్




జన్నారం రూరల్, జనవరి 9, ప్రజాపాలన:రైతులకు వ్యవసాయ పెట్టుబడి సహాయం క్రింద సర్కారు అందిస్తున్న రైతు బందుతో వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు, ఆదివారం పోన్కల్ రైతు వేదిక భవనంలో నిర్వహించిన రైతు బందు సంబారాలు పాల్గొని ప్రసంగించారు, రైతు బందు పథకం దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు., రైతులకు వ్యవసాయ పెట్టుబడిలో ఇబ్బందులు లేకుండా వుండేందుకే సిఎం కేసిఆర్ రైతు బందు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేశారని అన్నారు, అనంతరం రైతు వేదిక ముందు నిర్వహించిన కోలాటంలో పాల్గొని కోలాటం అడారు. ,ఈ కార్యక్రమంలో ఎంపిపి మదాడి సరోజన, ఈవో సంగీత, టిఆర్ఎస్ మండల ప్రజిడెంట్ రాజారాం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చన్న, వైస్ చైర్మన్ భరత్, పోన్కల్ సహకార సంఘం చైర్మన్ శీలం రమేష్, పోన్కల్ సర్పంచ్ భూమేష్, కో- ఆప్షన్ సభ్యుడు మున్వార్ అలీఖాన్, మండలంలోని, సర్పంచులు, ఎంపిటీసిలు, ఐకేపి సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలపాలిటి పెన్నిధి డాక్టర్ అనిల్ కుమార్



ఎర్రుపాలెం డిసెంబర్ 9 ప్రజా పాలన ప్రతినిధి : ఎర్రుపాలెం ఎస్సీ కాలనీలో డెంగ్యూ, వైరల్ విష జ్వరాలతో ప్రజలు సతమ తమైతూ దిక్కుతోచని పరిస్థితుల్లో మధిర నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నేనున్నా అంటూ అభయమిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించి ఎంతోమందిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడినందుకు ఎర్రుపాలెం ఎస్సీ కాలనీ కి చెందిన యువత ఆదివారం డాక్టర్ అనిల్ కుమార్ కు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ పేదలకు వైద్యం అందించటానికి ఎల్లప్పుడూ అందరికీ సహకరిస్తానని ఈ విధంగా సన్మానం చేయటం నాకు చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ కోటేశ్వరరావు, నండ్రు అజిత్ కుమార్, రాజీవ్ గాంధీ, దేవరకొండ చిరంజీవి, గుడేటి బాబు, గుడేటి యోబు, ఎర్రుపాలెం ఎస్సీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ‘బంగార్రాజు’కు మరింత గ్లామర్ని యాడ్ చేశారు




కింగ్ నాగార్జున నటించిన రొమాంటిక్ ఎంటర్టైనర్ సోగ్గాడే చిన్ని నాయన. 2016లో వచ్చిన ఈ మూవీ నాగ్ కెరీర్లోనూ అత్యధిక వసూళ్లని రాబట్టిన చిత్రంగా నిలిచింది. దీంతో చాల ఆకాలంగా ఈ మూవీకి ప్రీక్వెల్ ని చేయాలని ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. అది ఇప్పటికి కుదిరింది. అయితే సోగ్గాడే చిన్ని నాయనలో ద్విపాత్రాభినయం చేసిన నాగ్ ఈ మూవీకి ప్రీక్వెల్ గా రూపొందుతున్న బంగార్రాజు లో చిన్న బంగార్రాజుగా నాగచైతన్యని నటింపజేశారు.దీంతో ఈ మూవీ క్రేజీ ప్రాజెక్ట్ గా మారింది. సోగ్గాడే చిన్ని నాయనా తనని దాదాపు వంద కోట్ల క్లబ్ లో చేర్చడంతో సెంటిమెంట్ గా భావించిన నాగార్జున బంగార్రాజుని చాలా ప్రెస్టేజియస్ గా తీసుకున్నారు. రిలీజ్ డేట్ దగ్గరి నుంచి ఈ మూవీకి సంబంధించిన ప్రతీ అంశం గురించి చాలా కేర్ తీసుకుంటున్నారు. ముందు ఈ మూవీని జనవరి 15న సంక్రాంతి బరిలో దింపాలని ప్లాన్ చేశారు.అయితే తాజా పరిణామాల నేపథ్యంలో సంక్రాంతి రేస్ నుంచి పాన్ ఇండియా మూవీస్ ఆర్ ఆర్ ఆర్ ప్రభాస్ రాధేశ్యామ్ తప్పుకోవడంతో బంగార్రాజు సంక్రాంతి కానుకగా జనవరి 14న వచ్చేస్తోందంటూ ప్రకటించేశారు. దీంతో సంక్రాంతి బరిలో బంగర్రాజుదే హవా వుండబోతోంది. అంతే కాకుండా సినిమాపై ఇప్పుడికే భారీ క్రేజ్ ఏర్పడింది. ఆ క్రేజ్ని మరింత పెంచబోతున్నారు.ఇందు కోసం ఏకంగా ఎనిమిది మంది హీరోయిన్ లని రంగంలోకి దించేశారు. ఇదే విషయాన్ని స్వయంగా దర్శకుడు కల్యాణ్ కృష్ణ చెప్పేశాడు. ఇద్దలో హీరోయిన్ లుగా రమ్యకృష్ణ కృతిశెట్టి నటిస్తున్నారు. వీరు కాకుండా మరో ఆరుగురు ఈ చిత్రంలో కనిపించబోతున్నారు. మీనాక్షీ దీక్షిత్ దర్శన బానిక్ వేదిక ఫరియా అబ్దుల్లా దక్షా నాగర్కర్ తో పాటు అతిథి పాత్రలో సీరత్ కపూర్ కనిపించబోతోంది. దీంతో బంగార్రాజు ఫుల్ గ్లామర్ కలరింగ్ తో ఓ రేంజ్లో ప్రేక్షకులకి ఫుల్ నయనానందకరమైన స్టఫ్ గ్యారెంటీ అంటున్నారు.ఇక ఇందులో ఏకంగా ఎనిమిది మంది హీరోయిన్ లని దించేశారేంటని అడిగితే మాత్రం మేము ప్లాన్ చేసి తీసుకోలేదని స్క్రిప్ట్ డిమాండ్ చేసింది కాబట్టే అంత మంది హీరోయిన్ లని తీసుకోవాల్సి వచ్చిందని దర్శకుడు కల్యాణ్ కృష్ణ క్లారిటీ ఇచ్చాడు. అంతే కాకుండా మరో ఆసక్తికరమైన విషయాన్ని సినిమాపై వున్న నమ్మకాన్నిఈ సందర్భంగా స్పష్టం చేశాడు.బంగార్రాజు ఫలితంపై గట్టి నమ్మకంతో వున్నామని ఆర్ ఆర్ ఆర్ రాధేశ్యామ్ సంక్రాంతి రేసులో వున్నప్పటికి మేము ఖచ్చితంగా బరిలోకి దిగేవాళ్లం. మా నమ్మకం ప్రకారం ఈ సినిమా ప్రేక్షకులకు అభిమానులకు ట్రీట్ అవుతుందని సినిమాలో వున్న ఐదు యాక్షన్ సీక్వెన్స్ లు ప్రధాన హైలైట్ గా నిలుస్తాయని వివరించారు కల్యాణ్ కృష్ణ. దర్శకుడి కాన్ఫిడెంట్ కి తగ్గట్టే బంగార్రాజు ఈ సంక్రాంతికి బాక్సాఫీస్ని రఫ్ఫాడించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మూవీని జీ స్టూడియోస్ తో కలిసి కింగ్ నాగార్జున నిర్మించారు.


# ఎన్ని ఎదురుదెబ్బలు తిన్నా ఎలా కోలుకున్నానంటే?!



సమంత .. ఇటు టాలీవుడ్ లోను .. అటు కోలీవుడ్ లోను ఈ పేరుకు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. మొదటి నుంచి కూడా సమంత తన కాళ్లపై తాను నిలబడుతూ వచ్చింది. ఒక్కో హిట్ ను అందుకుంటూ స్టార్ డమ్ ను తెచ్చుకుంది. ఏక కాలంలో ఈ రెండు భాషల్లోను స్టార్ హీరోయిన్ గా రాణించడం విశేషం. స్టార్ హీరోలతో ఒకటికి మించి సినిమాలు చేయడం ఆమె టాలెంట్ కి నిదర్శనం. మొదటి నుంచి కూడా సమంత తెరపైన మాత్రమే కాదు సోషల్ మీడియాలోను చాలా యాక్టివ్ గా ఉంటూ వచ్చింది. నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆమె ఆ తరువాత కొన్ని కారణాల వలన ఆయనకి దూరమైంది.టాలీవుడ్ లో అక్కినేని ఫ్యామిలీపై అందరికీ కూడా ఒక రకమైన గౌరవ భావం ఉంది. వాళ్లంతా కూడా ఎలాంటి వివాదాల జోలికి వెళ్లకుండా కేవలం తమకి సంబంధించిన సినిమాలను చేసుకుంటూ వెళు తుంటారు. ముఖ్యంగా చైతూ చాలా సాఫ్ట్ గా ఉంటూ ఉంటాడు. అందువలన సమంత దూకుడు వల్లనే సమస్య ఇంతవరకూ వచ్చిందనే అభిప్రాయాలను వ్యక్తం చేసినవారు ఎక్కువ. ఈ తరహా విమర్శలు సమంతను సతమతం చేశాయి. కేవలం ఆమె తన ఇంటికి మాత్రమే పరిమితమైందనీ మానసికంగా ఆమె మరింత దెబ్బతిందనే వార్తలు వచ్చాయి.అయితే ఆ తరువాత సమంత తన స్నేహితురాళ్లతో కలిసి సరదాగా ఆయా ప్రదేశాలలో పర్యటించింది .. అనేక క్షేత్రాలను దర్శించింది. చైతూ నుంచి విడిపోయిన బాధ లేకుండా ఆమె అలా ఎంజాయ్ చేస్తుందని కూడా చాలా మంది అనుకున్నారు. కానీ ఆ బాధను మరిచిపోవడం కోసమే ఆమె అలా చేసిందనేది సన్నిహితుల మాట. విడాకులు తీసుకున్న తరువాత తాను ఎంతగా వేదనకి గురైంది చాలా సందర్భాల్లో సమంత చెప్పుకొచ్చింది. అలాగే మరోసారి ఆమె ఆ విషయాన్ని గురించి ప్రస్తావించింది.తాజాగా ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమంత మాట్లాడుతూ .. “జీవితంలో నేను మానసికపరమైన చాలా సమస్యలను ఎదుర్కొన్నాను. వాటి నుంచి బయటపడటం కోసం నేను నా స్నేహితుల .. వైద్యుల సాయం తీసుకున్నాను. నా ఫ్యామిలీ నాకు ఎంతో సపోర్ట్ గా నిలిచింది. జరిగిన సంఘటనలను తట్టుకుని ఈ రోజున నేను ఈ స్థాయిలో నిలబడటానికి కారణం వాళ్లంతా నాకు ఇచ్చిన కౌన్సిలింగ్. శరీరానికి గాయాలైనప్పుడు వైద్యులను ఎలా కలుస్తామో మనసుకు ఎదురుదెబ్బలు తగిలినప్పుడు కూడా అందుకు సంబంధించిన వైద్యులను కలవాలి” అంటూ చెప్పుకొచ్చింది. తెలుగులో సమంత చేసిన ‘శాకుంతలం’ విడుదలకి ముస్తాబవుతూ ఉండగా ‘యశోద’ షూటింగు దశలో ఉంది.

# బాలయ్య ఇమేజ్ నే కాదు.. రెమ్యునరేషన్ ను పెంచేసిన ‘అఖండ’

ఎవరేమన్నా బాలయ్య సినిమాలకు ఒక గుణం ఉంటుంది. అప్పటివరకు ఉన్న ట్రెండ్ ను బ్రేక్ చేసేలా విజయాన్ని సాధించటం ఆయనకు మాత్రమే సాధ్యం. బాలయ్య సినిమాలకు మార్కెట్ ఉందా? అన్న సందేహం వచ్చిన ప్రతిసారీ ఆయనకో భారీ ఘన విజయం ఆయన ఖాతాలో పడటం కనిపిస్తుంది. ఆయన కెరీర్ ను చూస్తే.. ఈ విషయం ఇట్టే అర్థమవుతుంది. ఒక లారీ డ్రైవర్ కావొచ్చు.. మరో సమరసింహారెడ్డి కావొచ్చు.. ఇంకో సింహ కావొచ్చు.. తాజా అఖండ కావొచ్చు. బాలయ్య కెరీన్ స్పాన్ ను మరో లెవల్ కు తీసుకెళ్లటం కనిపిస్తుంది.ఇవాల్టి రోజున ఎంత మొనగాడి సినిమా అయినా సరే.. మహాఅయితే రెండువారాలు.. మూడో వారం కష్టంగా.. నాలుగో వారం మరింత ఇబ్బందికరంగా థియేటర్ లో నడిపే పరిస్థితి. అలాంటిది.. సినిమా విడుదలైన ఇన్ని రోజులకు కూడా.. అఖండ ఇంకా కొన్ని థియేటర్లలో రన్ కావటం చూస్తే.. అదంతా బాలయ్యకు మాత్రమే సాధ్యమని చెప్పాలి. అఖండ మూవీతో అనూహ్య రీతిలో బాక్సాఫీస్ ను బ్రేక్ డ్యాన్స్ చేసిన ఆయన.. ఇప్పుడా విజయానందాన్ని ఎంజాయ్ చేస్తున్నాడు.ఇదిలా ఉంటే.. తాను ఇంతవరకు చేయని ప్రయోగాన్ని ఓటీటీ ప్లాట్ ఫాం మీద చేస్తున్న “అన్ స్టాపబుల్ విత్ ఎన్ బీకే షో”కు వ్యాఖ్యాతగా చేస్తున్న వైనానికి వస్తున్న సానుకూల స్పందన ఇప్పుడు మరింత ఆసక్తికరంగా మారిందని చెప్పాలి. ఈ టాక్ షోకు బాలయ్య ఒక్కో ఎపిసోడ్ కు రూ.40 లక్షలు పారితోషికం తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. మొత్తం 12 వారాలకు రూ.5 నుంచి రూ.6కోట్ల వరకు ఛార్జ్ చేస్తున్నట్లుగా సమాచారం.ఓవైపు ఓటీటీలో అదరగొట్టేస్తూ.. మరోవైపు వెండి తెర మీద వెలిగిపోతున్న బాలయ్య ఇప్పుడు మాంచి స్పీడ్ మీద ఉన్నారు. తాజాగా ఆయన సాధించిన అఖండ విజయంతో ఆయన రెమ్యునరేషన్ లో మార్పు వచ్చేసిందని చెబుతున్నారు. అఖండకు రూ.10 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్నట్లుగా చెబుతారు. ఈ మూవీ సాధించిన ఘన విజయం తర్వాత ఆయన చేస్తున్న తాజా మూవీ గోపీచంద్ మలినేనితో అన్న విషయం తెలిసిందే. ఈ మూవీకి రూ.15-20 కోట్ల మధ్య పారితోషికాన్ని ఇవ్వాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఈ మూవీతో పాటు.. మరో మూడు సినిమాలకు బాలయ్య ఓకే చెబుతున్నారని.. అఖండ స్పీడ్ ను అందిపుచ్చుకొని చకచకా సినిమాలు చేయాలని భావిస్తున్నారు. బాలయ్యకున్న క్రేజ్ ను సొమ్ము చేసుకోవటానికి నిర్మాతలు సైతం ఆసక్తిని చూపిస్తుండటంతో.. రానున్న రోజుల్లో ఆయన సినిమాలు వరుస పెట్టి వస్తాయని చెప్పక తప్పదు.




# ‘రౌడీ బోయ్స్’ ఎంతమాత్రం తగ్గడం లేదుగా!



సాధారణంగా కొత్త హీరోలు ఎవరైనా ఎంట్రీ ఇస్తున్నారంటే మొదటి సినిమాతోనే ఆడియన్స్ ను ఒక రేంజ్ లో మెప్పించేయాలనే ఆరాటంతో ఉంటారు. అందుకోసం అన్నిరకాల ఆయుధాలను ఉపయోగించేస్తూ ఉంటారు. ఈ కుర్రాడి దగ్గర మంచి కంటెంట్ ఉంది .. ఏమైనా చేయగలడు అనుకునేలా చేయాలంటే వాళ్ల ముందున్న ముఖ్యమైన మార్గం రీమిక్సులు. స్టార్ హీరోల హిట్ సాంగ్స్ తీసుకునికి వాటినన్నింటిని ఒకే పాటలో కలుపుతూ ఆ హీరోల ను అనుకరిస్తూ చెలరేగిపోతుంటారు. ఈ విధంగా చేయడం వలన ఆయా హీరోల అభిమానుల నుంచి ఎక్కువ మార్కులు పడిపోతాయనేది ఒక ఆలోచన.కొత్త హీరో ఆశిష్ రెడ్డి కూడా అలాంటి ఒక ప్రయత్నమే చేసినట్టుగా ఒక టాక్ వినిపిస్తోంది. దిల్ రాజు సోదరుడి తనయుడైన ఆశిష్ రెడ్డి .. ‘రౌడీ బాయ్స్’ సినిమా ద్వారా తెలుగు తెరకి హీరోగా పరిచయమవుతున్నాడు. ఇంతవరకూ 50 సినిమాలను నిర్మించిన అనుభవంతో తమ ఫ్యామిలీ నుంచి వస్తున్న ఆశిష్ రెడ్డిని హీరోగా నిలబెట్టాలనే ఉద్దేశంతో దిల్ రాజు ఉన్నాడు. అందుకోసం ఆయన అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాడు. అందులో భాగంగా ఆయన ముందుగా ఆశిష్ రెడ్డిని విజయ్ దేవరకొండ తరహాలో యూత్ కి బాగా కనెక్ట్ అయ్యేలా చూస్తున్నాడు. ఈ విషయంలో ఆయన టైటిల్ దగ్గర నుంచి జాగ్రత్త పడ్డాడు. ఇక యూత్ లో మెగా అభిమానులు .. నందమూరి ఫ్యాన్స్ .. దగ్గుబాటి .. అక్కినేని అభిమానులు ఉంటారు. అందువలన చిరంజీవి ‘శంకర్ దాదా’ .. నాగార్జున ‘మన్మథుడు’ వెంకటేశ్ ‘చంటి’ సినిమాల నుంచి హిట్ సాంగ్స్ తీసుకుని రీమిక్స్ చేసినట్టుగా చెప్పుకుంటున్నారు. ఇక బాలకృష్ణ ఏ సినిమా నుంచి ఏ హిట్ సాంగ్ తీసుకున్నారనేది తెలియవలసి ఉంది. ఒక్కో పాట నుంచి ఒకటిన్నర నిమిషం నిడివిని తీసుకున్నారని అంటున్నారు. సినిమాకి ఈ సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా ఉండేలా చూస్తున్నారట. ఇక ఏ కథ అయినా యూత్ కి కనెక్ట్ కావాలంటే ఆ కథ కాలేజ్ క్యాంపస్ లో నడవాలి. అక్కడే హీరోహీరోయిన్ల మధ్య ప్రేమ పుట్టాలి. కాలేజ్ లో జరిగే గొడవల్లో హీరోయిజం బయటపడాలి. ఇలా ఎవరైనా సరే కొన్ని బేసిక్ లైన్స్ ను ఫాలో కావలసిందే. అలా ఆశిష్ హీరోయిజానికి పడిపోయే అమ్మాయిలా అనుపమ పరమేశ్వరన్ కనిపించనుంది. చూస్తుంటే ఈ ఇద్దరి మధ్య మంచి కెమిస్ట్రీని వర్కౌట్ చేసినట్టుగా అనిపిస్తోంది. సంక్రాంతి కానుకగా ఈ సినిమాను ఈ నెల 14వ తేదీన విడుదల చేయనున్నారు. తొలి సినిమాతో ఆశిష్ రెడ్డి ఎంతవరకూ మెప్పిస్తాడో చూడాలి.

# పవన్ “భవదీయుడు భగత్ సింగ్” పై వైరల్ అప్డేట్.!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తన కెరీర్ లో ఎప్పుడు లేని సాలిడ్ లైనప్ ని సెట్ చేసుకున్న సంగతి తెలిసిందే. మరి వాటిలో ఆల్రెడీ రెండు సినిమాలు “భీమ్లా నాయక్” మరియు “హరిహర వీరమల్లు” చిత్రాలు షూటింగ్ స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. అలాగే ఈ భారీ సినిమాలతో పాటుగా ఆల్రెడీ చిన్నగా షురూ చేసిన మరో మోస్ట్ అవైటెడ్ చిత్రం “భవదీయుడు భగత్ సింగ్”.పవన్ బ్లాక్ బస్టర్ దర్శకుడు హరీష్ శంకర్ తో ప్లాన్ చేసిన రెండో సినిమా ఇది కావడంతో భారీ స్థాయి అంచనాలు ఈ సినిమాపై ఉన్నాయి. పైగా ఫస్ట్ లుక్ కి కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ సినిమాపైనే లేటెస్ట్ గా సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ చేసిన కామెంట్స్ మంచి వైరల్ అవుతున్నాయి.ఈ సినిమా పాటల పట్ల పవన్ చాలా ఆసక్తిగా ఉన్నారని, అలాగే ఈ ఆల్బమ్ కూడా మంచి ఎనర్జిటిక్ గా మరియు మెలోడియస్ గా ఉంటుందని దేవి తెలిపాడు. ఇంకా ఈ సినిమా షూటింగ్ కూడా త్వరలోనే స్టార్ట్ అవ్వాలని కోరుకుంటున్నానని దేవి చేసిన లేటెస్ట్ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com